జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 08 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 31 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 06:15 AM , సూర్యాస్తమయం : 06:32 PM. దిన ఆనందాది యోగము : వర్ధమాన యోగము , ఫలితము: ఉద్యోగము దైవ దర్శనం తీర్థయాత్రలకు మంచిది

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## వక్ఫ్ బిల్లుపై పిటిషన్లు..

### అత్యవసర విచారణకు సుప్రీం గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ,ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి): వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం పక్షాల తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి, న్యాయవాది నిజాం పాషా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ పిటిషన్లను అత్యవసరంగా విచారించడానికి అత్యున్నత ధర్మాసనం గ్రీన్‌సిగ్నల్

మిగతా1 2లో..

## నూతన ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం

### మరోరోజు ప్రమాణస్వీకారం చేయనున్న దాసోజు

హైదరాబాద్, ఏప్రిల్7(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలచేత సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం

మిగతా 2లో..

# 20 లక్షల కోట్లు ఆవిరి

భారత స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలతో ముగిశాయి. సెన్సెక్స్ 2226 పాయింట్ల నష్టంతో 73,137 వద్దముగిసింది. నిఫ్టీ 742 పాయింట్ల నష్టంతో 22,161 వద్ద స్థిరపడింది. దీంతో ఒక్కరోజులో రూ.20 లక్షల కోట్ల సంపద ఆవిరి అయింది. ట్రెంట్, టాటా స్టీల్, టాటా మోటార్స్, బజాజ్ ఆటో, అదానీ పోర్ట్స్, ఏసియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్ సర్వ్, ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, నెస్లే, మారుతి సుజికి పేర్లు భారీగా నష్టపోయాయి.



### మార్కెట్లో మండే మంటలు
### భారీగా నష్టపోయిన సూచీలు
### సెన్సెక్స్ 3వేలు పతనం
### నిఫ్టీ వేయికి పైగా పాయింట్ల పతనం

ముంబై,ఏప్రిల్7(ప్రజాజ్యోతి): దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. మండే మంటలతో భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం మిశ్రమంగా మొదలయిన సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ప్రారంభం కాగా, బ్యాంక్ నిఫ్టీ, బ్యాంకెక్స్, ఫిన్ నిఫ్టీ స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. అయితే అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో నిమిషాల వ్యవధిలో మార్కెట్లు పతనం ప్రారంభమైంది. అదే కొనసాగి చివరికి భారీ స్థాయిలో ఇండెక్సులు కింద పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లన్నీ నష్టాలు నమోదు చేయగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మార్కెట్లు- ముగిసే వారాంతానికి సెన్సెక్స్ 930.67 పాయింట్లు-,

మిగతా 12లో..

## ఎమర్జింగ్ టెక్నాలజీస్' హబ్‌గా
# తెలంగాణ

- సింగపూర్‌తో కలసి పనిచేస్తాం
- ఫ్యూచర్‌సిటీ, స్కిల్‌వర్సిటీల ఏర్పాటు
- సింగపూర్ ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు
- సిఎం రేవంత్‌తో సింగపూర్ కాన్సుల్ జనరల్ భేటీ



హైదరాబాద్,ఏప్రిల్7(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. వీరితో పాటు ఐటి సెక్రటరీ జయేశ్రంజన్ తదితరులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీ తదితర అంశాలను సిఎం ప్రస్తావించారు. ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఐటి పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇందుకోసం శరవేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈక్రమంలో తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజనీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధుల బృందం సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది.

మిగతా 2లో..






# ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం



- కంచె గచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్
- హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ
- పోలీసులను ఆదేశించిన డిప్యూటి సీఎం భట్టి
- టీచర్స్ అసోసియేష్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ

### భూ వివాదంపై 24కు విచారణ వాయిదా

హైదరాబాద్,ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి): కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని

మిగతా 12లో..

## లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

- పదివేల ఎకరాలు అమ్ముకుంటే ఏం చేశారు
- తెలంగాణకు రూపాయి సాయం కూడా చేయని బీజేపీ
- దమ్ముంటే తెలంగాణకు సాయంపై వైట్ పేపర్ రిలీజ్ చేయండి
- బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కగూటి పక్షులే
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిల తీరు దారుణం
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు

హైదరాబాద్,ఏప్రిల్7(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయ సహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది.

మిగతా 2లో..

## మరోమారు వాతలు పెట్టిన
# కేంద్రం

### గ్యాస్ ధర సిలిండర్‌కు రూ.50 పెంపు
### పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాలు అదనం



దేశవ్యాప్తంగా గ్యాస్ వినియోగదారులకు బిగ్ షాక్ ఇచ్చింది కేంద్రం. ఎల్పీజీ సిలిండర్‌పై 50 రూపాయలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. సాధారణ గ్యాస్ వినియోగదారులకు, ఉజ్వల సిలిండర్ పొంది ఉన్న వినియోగదారులకు ఇద్దరికి కూడా కేంద్రం షాక్ ఇచ్చింది. వాటి ధరలను కూడా రూ.50 పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు ఉన్న రేట్ల ప్రకారం ఉజ్వల వినియోగదారుల సిలిండర్ ధర రూ.500 నుంచి రూ.550కి పెరగనుంది. మిగతా సిలిండర్ ధఅలు రూ.803 నుంచి రూ.853కి పెరగనుంది. ఈ కొత్తధరలు అర్ధరాత్రి నుంచి అమలులోకి రానున్నాయి. ఇవాళ కేంద్రం రెండు షాక్‌లు ఇచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్‌పై 2 రూపాయలు ఎక్సైజ్ పన్ను వేస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే ఆ భారం వినియోగదారులపై పడబోదని చెప్పింది. కాస్త ఊపిరి తీసుకున్న టైంలోనే గ్యాస్ దరలు పెంచుతున్నట్లు షాక్ ఇచ్చింది.

న్యూఢిల్లీ,ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి): పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గు మన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలిండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్దిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

మిగతా 2లో..

## గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశం

- గోదావరి-బనకచర్లపై సుదీర్ఘ చర్చ
- ప్రాజెక్టు వివరాలు దాస్తున్నారని తెలంగాణ ఫిర్యాదు

హైదరాబాద్,ఏప్రిల్7(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశం ముగిసింది. గోదావరి-

మిగతా 12లో..

## మహిళలపై లైంగిక వేధింపులు సర్వసాధారణం

### హోంమంత్రి పరమేశ్వర వివాదాస్పద వ్యాఖ్యలు

బెంగళూరు,ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి): కర్ణాటక హోం మంత్రి జి. పరమేశ్వర మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన బెంగళూరు లాంటి పెద్ద నగరంలో వీధిలో ఒక మహిళపై లైంగిక వేధింపులకు గురి కావడం లాంటి ఘటనలు

మిగతా 12లో..

## ఆర్టీసీలో మరోమారు
# సమ్మె సైరన్

- మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె
- టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు



హైదరాబాద్,ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి): ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్ మోగనుంది. ఈ మేరకు కార్మిక సంఘాల జెఎసి నోటీసులు ఇచ్చింది. ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే నెరవేర్చాలి డిమాండ్ చేసింది. అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌లో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తో పాటు లేబర్ కమిషనర్‌ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీ-సులు అందజేశారు. ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నేతల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు

మిగతా 12లో..

# సంపాదకీయం

## రాజ్యాంగ పరిధిలో వక్ఫ్ చట్టం !

రాజ్యాంగ ప్రతిని చేతబట్టి..ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్నప్రతిచోటా.. రాజ్యాంగానికి బిజెపి తూట్లు పొడుస్తోందంటూ వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ....వక్ఫ్ చట్టంలో రాజ్యాంగ ఉల్లంఘనలపై మాత్రం ఎక్కడా మాట్లాడలేదు. సరికాదా ఇది రాజ్యాంగ వ్యతిరక చర్య అంటూ వక్ఫ్ బిల్లుపై సోనియా పరివారం మాట్లారు. నిజంగా పాత వక్ఫ్ చట్టం ప్రకారం రాజ్యాంగ చర్యలు లేవు. వారు తీసుకున్న నిర్ణయా లను ప్రశ్నించలేం. అందుకే ఇంతకాలం ఇష్టారాజ్యంగా వక్ఫ్ రాజ్యాంగం నడిచింది. ముస్లింల అభివృద్ధిని విస్మరించారు. అందుకే దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వక్ఫ్ చట్టానికి అనుకూలంగా ముస్లింలే ప్రదర్శనలు నిర్వహించారు. మోడీ చర్యలను సమర్థించారు. పార్లమెంటులో సైతం ఓవైసీ తప్ప పలువురు ముస్లిం ప్రజాప్రతినిధులు బిల్లును సమర్థించారు. ఈ క్రమంలో వివిధ దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలించి, వక్ఫ్ చట్టంలో మార్పులను, అదికూడా రాజ్యాంగానికి లోబడి తీసుకుని రావడం ఆహ్వానించదగ్గ విషయం. దీనిని దేశం యావత్తూ ఆమోదించినా, ముస్లిం పెద్దలు అంగీకరించినా,ఓటు బ్యాంక్ రాజకీయాలకు అలవాటు పడిన కాంగ్రెస్ స్కంధావారం మాత్రం తప్పుడపుతూనే ఉంది. చట్టసభలు చట్టాలను చేయవచ్చు, చేయక పోవచ్చు.. కాలానుగుణంగా అవసరాల బట్టి చట్టాలను సవరించవచ్చు. అయితే ఆ పని చేసేటప్పుడు చట్టసభ సభ్యులు అవసరాలు గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఇలా రాజ్యాంగాన్ని మనం పలుమార్లు సవరించుకున్నాం. విభజన ఎజెండా అంటూ కాంగ్రెస్, ఓవైసీ తదితరులు చేస్తున్న వాదనలో పసలేదు. ఇందులో ఎదురయ్యే అభ్యంతరాలను భవిష్య దృక్పథంతో పరిష్కరించే సూత్రం అవలంబించడం ద్వారా మోడీ ప్రభుత్వం దార్శనికతను ప్రదర్శించింది. ఇంకా కఠిన నిర్ణయాలు ఉండాలని మహారాష్ట్రకు చెందిన ఓ హిళా ఎంపి డిమాండ్ చేయడం గమనించాలి. అనేక వైవిధ్యాలు కలిగిన భారత్ వంటి దేశంలో సమాజానికి మేలు చేసే విధానాలు అవలంబించడం మంచిది. అయితే దురదృష్టవశాత్తు ఇంతకాలం ఇలాంటి విపరీత పరిణామాలను కాంగ్రెస్ అవలంబించింది. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చట్టాలను కూడా తమకు అనుకూలంగా మార్చుకున్న తీరును ఎండగట్టాల్సిందే. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతోపాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారితీసిన వక్ఫ్ సవరణ బిల్లు 2025 ఎట్టకేలకు పార్లమెంట్ ఆమోదం పొందిన తీరు దార్శనికతను చూపింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ అనగా, ఇస్లాం మతం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ కార్యాల కోసం శాశ్వతంగా అంకితమిచ్చిన ఆస్తుల నిర్వహణ, వాటిని దుర్వినియోగం కాకుండా పరిరక్షించడం, ఆయా ఆస్తులను మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాలకు వినియోగించడం తదితర అజమాయిషీకి సంబంధించిన చట్టం 1995లో తీసుకురావడమైంది. ఇది పూర్తిగా శాశ్వతంగా మతపరమైన ప్రయోజనాల కోసమే ఉద్దేశించబడిందని చెప్పినా తదనంతరం దాని ఫలితాలు పరిశీలిస్తే కొందరికి ఆస్తులు కూడబెట్టేదిగా మారింది. అయితే ఈ చట్టం ఇస్లాం మత విశ్వాసాలను మించిపోయి న్యాయరహిత వక్ఫ్‌బోర్డులుగా మార్చివేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ముస్లింలు మాత్రమే వక్ఫ్‌బోర్డు పాలక వర్గాల్లో సభ్యులుగా ఉంటారు. ఈ చట్టంలోని సెక్షన్ 40 ప్రకారం ఎక్కడైనా ఏదైనా ఆస్తి వక్ఫ్ ఆస్తి అని నమ్మకం కలిగితే ఆ సమాచారాన్ని సేకరించే అధికారం వక్ఫ్‌బోర్డులకు ఉంటుంది.ఆపై నిర్ణయించే అధికారం కూడా ఉ ంటుంది. అంతేకాదు ఈ నిర్ణయాలను అమలు చేయాలని సంబంధిత జిల్లా మెజిస్ట్రేట్‌లను ఆదేశించే అధికారం కూడా ఈ బోర్డులకు ఉంటుంది. ఈ అధికారాలు బోర్డులు ఫిర్యాదు దారులుగా, దర్యాప్తు సంస్థలుగా, న్యాయ వ్యవస్థలుగా తయారు చేసింది. ఇది భారతీయ న్యాయ వ్యవస్థ నిబంధనలకు, ఆచరణలకు విరుద్ధంగా ఉంది. ఈ ప్రత్యేక అపరిమిత అధికారాలు దేశంలో అధిక శాతం మంది ప్రజలకు,ముస్లింలకు, ముస్లిమేతరులకు కూడా ఆందోళన కలిగించేదిగా తయారయ్యింది. తప్పనిసరి గా దీన్ని మార్చవలసిన అవసరం ఉందని గ్రహించిన ప్రభుత్వం కొత్త సవరణ బిల్లును తీసుకుని రావాల్సి వచ్చింది. ఇదేదోఆషామాషీగా చేయలేదు. జెపిసిని నియించారు. సవరనలను స్వాగతించారు. పార్లమెంటు లో సుదీర్ఘ చర్చ తరవాత చట్టంగా మార్చారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పాత చట్టంలోని సెక్షన్ 40ను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు కొత్ చట్టం ప్రకారం ఏదైనా ఆస్తి వక్ఫ్ఆస్తి అనుకుంటే ప్రభుత్వ ఉన్నతాధికారి ముందు నిరూపించవలసి వస్తుంది. ఇంతకాలం అనేక చోట్ల ఇది వక్ఫ్ ఆస్తి అని ఆస్తులను గుంజుకున్న ఉదాహరణలు కోకొల్లలు. తమిళనాడులో ఇప్పుడు ఓ కేసులో కొంత భూమికి వక్ఫ్ నుంచి విముక్తి కలిగింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డుల వ్యవస్థల విషయంలో అపరిష్కృత విధానాలు కొత్త బిల్లులో చోటుచేసుకున్నాయి. ఇదివరకు చట్టంలో ఈ బోర్డుల్లో ముస్లింలే సభ్యులుగా ఉండేవారు. ఇస్లామిక్ మత విశ్వాసం ప్రకారం అంకితమైన ఆస్తులను పర్యవేక్షించేవారు. ఇప్పుడు కొత్త బిల్లు ప్రకారం ఈ బోర్డుల్లో ముస్లిమేతరులకు కూడా సభ్యులుగా చోటు కల్పించే వీలుంది. దీనివల్ల బోర్డులు మరింత సమర్ధవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు. ముస్లిం ప్రార్థనా స్థలాలపై హిందువుల వివాదాలు ఇప్పటికే ముసురుకుంటున్నాయి. వీటిని పరిష్కరించాల్సి ఉంది. ముస్లిం పాలకుల దాడుల వల్ల అనేక హిందూదేవాలయాలు ధ్వంసం అయ్యాయి. ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయి.వాటికి పరిష్కారం దక్కే అవకాశం కూడా వచ్చింది. ప్రతిపాదిత చట్టం ముస్లింల పట్ల వివక్షతను చూపిస్తుందని వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ జావేద్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అయితే రాజ్యాంగ పరిధిలో చట్టం చేసినందున దీనిని వ్యతిరేకించే అవకాశం ఉండదు.

# ఎమర్జింగ్ టెక్నాలజీస్' హబ్‌గా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉ పాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిది ద్దుతామని అన్నారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉ ందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, యంగ్ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి వివరించారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయని అన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతుంది. ఏడాది వ్యవధిలోనే ఐటీ-, హాస్పిటాలిటీ-, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని ఈ సందర్భంగా వారికి వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా.. వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాం అని శ్రీధర్‌బాబు వివరించారు.



## లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

మొదటిపేజీ తరువాయి..

అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. గత ప్రభుత్వ లక్ష ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదన్నారు. 10వేల ఎకరాల భూములను కేసీఆర్,



కేటిఆర్‌లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేసిందని అన్నారు. ఇప్పుడు 400 ఎకరాల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మేదపలేదన్నారు.నిధుల విడుదలలో చేస్తున్న అన్యాయానికి గాను కేంద్రంపై ఫైరయ్యారు. గత పదకొండేళ్లలో మోదీ సర్కారు తెలంగాణకు ఇచ్చింది సున్న అంటూ మండిపడ్డారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వం ఫెడరల్, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని.. డీలిమిటేషన్ జరగకుండా ఉండేందుకు కోదండరాంతో కలసి నడుస్తామని ఆయన అన్నారు. భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదని అన్నారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం లేదా అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి భాజపా నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతితల్లి ప్రేమను బిజెపి ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. భారాస, భాజపా మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి బండిది అమిత్ షాకు చెప్పులు తొడిగిన చరిత్ర.. 11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి.. చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. మోడీ, అమిత్ షాలు ఆర్డర్ వేస్తేనే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పని చేస్తారు. కిషన్ రెడ్డి ఒక్క చాన్స్ కావాలని ప్రాధేయపడుతుండు.. తెలంగాణకు ఏమి ఎలగబెట్టారని ఒక్క చాన్స్ అని అడుగుతున్నారు.. మూడుసార్లు మోడీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ఏమి ఎలగబెట్టారు.. తెలంగాణ ప్రజలు కిషన్ రెడ్డికి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తే ఏమి చేశారు. మూడోసారి కూడా మతం పేరున ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చారు.. మెట్రో కోసం ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదన్నారు. మూసి ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు బాగుపడటం కిషన్ రెడ్డికి నచ్చదు.. మతతత్వ రాజకీయాలు తెలంగాణ ప్రజలకు నచ్చదు.. అందుకే మీకు ప్రజలు చాన్స్ ఇవ్వరు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కల్ల.. విభజన హామీలు కిషన్ రెడ్డికి, బండి సంజయ్ కి పట్టదు ..అయినా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పగటి కలలు కంటున్నారు.. కేంద్రం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కూడా పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తోందని మండిపడ్డారు. కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించినా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నం.. పేద వాళ్లకు సన్న బియ్యం ఇస్తున్నం.. మీరు.. మీ బీజేపీ తెలంగాణాకీ ఏం చేసిందో... వైట్ పేపర్ రిలీజ్ చేయాలి.. ఏఐసీసీ నడుపుతుందని మాట్లాడు తున్నారు.. అమిత్‌షా, మోదీ పర్మిషన్ లేనిదే బ్రేక్ ఫాస్ట్ కూడా చేయరు.. అమిత్ షా మోదీ చెప్పులు మోయలేదా.. సన్నబియ్యం మేమే ఇస్తున్నాం అని బీజేపీ నాయకులు చెప్తున్నారు.. సన్న బియ్యం కార్యక్రమం బీజేపీ పాలిత అన్నీ రాష్ట్రాల్లో అమలు చేయండి.. బీజేపీకి వితండవాదం అలవాటైందని మహేష్ కుమార్ గౌడ్ విరుచుకుపడ్డారు.

## వక్ఫ్ బిల్లుపై పిటిషన్లు..

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చింది. సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. జమియత్ ఉలమాయె హింద్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, ఇతర ముస్లిం పక్షాల తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి, న్యాయవాది నిజాం పాషా దాఖలు చేసిన పిటిషన్లను పరిశీలించిన సుప్రీంకోర్టు బెంచ్, వాటి అత్యవసర విచారణకు అంగీకారం తెలిపింది. "కేసులను అత్యవసర విచారణకు చేపట్టాలని మౌఖికంగా ధర్మాసనాన్ని కోరితే చెల్లదు. సమగ్ర వివరాలతో లేఖ లేదా మెయిల్స్‌ను న్యాయవాదులు పంపాల్సి ఉంటుంది" అని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా అన్నారు. దీనికి న్యాయవాది కపిల్ సిబల్ బదులిస్తూ "మేం ఆ ప్రక్రియను పూర్తి చేశాం" అని చెప్పారు. "అయితే నేను ఆ లేఖలను మధ్యాహ్నం చూసి, తగిన నిర్ణయం తీసుకుంటాను. వాటిని లిస్ట్ చేయిస్తాం" అని సీజేఐ వెల్లడించారు.

## నూతన ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం

మొదటిపేజీ తరువాయి..

చేయించారు. శ్రీపాల్‌రెడ్డి, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, మల్కా కొమురయ్య, అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలాగే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీగా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వానికి, గెలిపించిన ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్‌సీయూ భూములు అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు.

## హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్

**కొహెడలో 199.12 ఎకరాల్లో నిర్మించడానికి ప్రతిపాదనలు**

హైదరాబాద్, ఏప్రిల్7(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్యాన పంటలను దృష్టిలో ఉ ంచుకుని, అలాగే భవిష్యత్తులో పండ్ల ఎగుమతి, దిగుమతులకు తగ్గట్లు.. అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ స్థాయిలో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని కొహెడలో రూ.1,901.17 కోట్లతో 199.12 ఎకరాల్లో అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ నిర్మించడానికి ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. మార్కెటింగ్‌శాఖ డీటేయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం అనంతరం పనులు మొదలుకానున్నాయి. 1986లో హైదరాబాద్‌లోని కొత్తపేటలో 22 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేశారు. రద్దీ సమస్య దృష్ట్యా దాన్ని 2021లో కొహెడకు తరలించారు. తాత్కాలిక షెడ్లను నిర్మించగా వర్షాలు, గాలికి కూలిపోయాయి. దీంతో మార్కెట్‌ను బాటసింగారం



హెచ్ఎండీఏ లాజిస్టిక్ పార్కులోకి మార్చారు. ఇప్పుడు కొహెడలో ఏకంగా 199 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం నడుంబిగించింది. ప్రస్తుతం ఢిల్లీలో 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ ఉంది. కొహెడలో మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే.. ఢిల్లీని మించి దేశంలోనే అతి పెద్ద ఫ్రూట్ మార్కెట్‌గా హైదరాబాద్ నిలుస్తుంది. 48.71 ఎకరాల్లో పండ్ల వ్యాపారానికి అవసరమైన మౌలిక వసతులను నిర్మిస్తారు. రోడ్ల కోసం 56.05 ఎకరాలు కేటాయించారు. టోల్‌గేట్, నాలా, గ్రామరోడ్డు వంటివాటికి 17.27 ఎకరాలు, పార్కింగ్ స్థలానికి 16.59 ఎకరాలు కేటాయిస్తారు. పూలు, డ్రైఫ్రూట్స్, పాడి, చేపలు, పౌల్ట్రీ, మాంసం, ఫ్రోజెన్, ప్యాక్డ్ బాటిల్ ఫుడ్స్ వంటి ఉత్పత్తులకు 10.98, కోల్డ్‌స్టోరేజీలకు 9.50 ఎకరాలు కేటాయించనున్నారు. వీటితో పాటు.. పండ్ల రిటైల్ జోన్, సామగ్రి నిల్వ, ప్రాథమిక శు ద్ధి, వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, పరిపాలన భవనం, ప్రయోగశాలలు, విశ్రాంతిగృహాలు, అగ్నిమాపక, పోలీసుస్టేషన్, ఆరోగ్యకేంద్రం, దుకాణాల సముదాయం, ఘనవ్యర్థాల నిర్వహణ, విద్యుత్ సబ్‌స్టేషన్ వంటి నిర్మాణాలు చేపడతారు. వంద అడుగుల ఎత్తులో 19,375 చదరపు అడుగుల స్థలంలో నిర్మించే టవర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇందులో 4 అంతస్తులను వ్యాపార సంస్థలకు కేటాయిస్తారు. ఆరు హై-స్పీడ్ ప్యాసింజర్ లిఫ్టులు, హెలిప్యాడ్‌లు ఉంటాయి. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య, ఎగుమతి సంస్థలకు లీజుపై స్థలాలను కేటాయించనున్నారు. రూ.350 కోట్లను భూసేకరణకు వెచ్చిస్తున్నారు. రూ.1,694.74 కోట్లతో నిర్మాణ పనులు, ఐటీ సౌకర్యాలు కల్పిస్తారు.

# మరోమారు వాతలు పెట్టిన కేంద్రం



మొదటిపేజీ తరువాయి..

లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్థరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ జ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. పెరుగుదల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని పెట్టు-బడిదారులు భావిస్తున్నారు. ఎందుకంటే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు. సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఇది ఇఊర, ఐఊర మరియు ఒక్షఈ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీల లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. అందుకనే ఆయా కంపెనీల షేర్ ధరలు పడిపోయాయి.



## అసెంబ్లీలో ఫూలే విగ్రహం ఏర్పాటు

### నేడు ఇందిరాపార్క్ వద్ద కవిత దీక్ష

హైదరాబాద్,ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి): అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఈ మేరకు మంగళవారం నాడు ఇందిరాపార్క్ వద్ద దీక్ష చేపట్టనున్నారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్న ఈ దీక్ష ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఇందిరా పార్క్ వద్ద ఏర్పాట్లను సోమవారం నాడు తెలంగాణ జాగృతి నాయకులు నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో కన్వీనర్ బొల్ల శివ శంకర్ పరిశీలించారు. బీసీల ఆత్మ బంధువు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేస్తూ చాలాకాలం నుంచి ఎమ్మెల్సీ కవిత పోరాటం చేస్తున్న విషయం విదితమే. పలు సార్లు ధర్నాలు, దీక్షలు నిర్వహించడమే కాకుండా విగ్రహ ఏర్పాటు- ఆవశ్యకతపై పలు జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను రెండు సార్లు కలిసి వినతి పత్రాలు కూడా అందించారు. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో పోరాటాన్ని ఉధృతం చేశారు. విగ్రహ ఏర్పాటు-పై ఈ నెల 11న పూలే జయంతిలోగా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఇందిరా పార్కు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం బొల్ల శివ శంకర్ విలేకరులతో మాట్లాడుతూ.. బీసీల విషయంలో ప్రభుత్వం చిన్న చూపు తగదని సూచించారు. బీసీల ఆరాధ్య దైవమైన పూలే విగ్రహాన్ని చట్టసభల ఆవరణలో ఏర్పాటు- చేసి గౌరవించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ ను ప్రభుత్వం విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. బీసీల అంశాలు, సమస్యలపై అనేక జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించామని, వివిధ రూపాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని వివరించారు. బీసీలను మోసం చేస్తూ సహించేదే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత దీక్షకు వేలాది మంది ప్రజలు, బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## అవును నేను కుక్కనే..

### కెసిఆర్‌కు విశ్వాసమైన కుక్కను

జనగామ,ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి): అవును నేను కుక్కనే.. నన్ను నమ్మిన కేసీఆర్‌కు విశ్వాసమైన కుక్కలా ఉంటానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. అంతేకానీ ఒక పార్టీలో గెలిచి అధికారం కోసం మరో పార్టీలోకి దుంకే నీలాంటి గుంట నక్కను మాత్రం కాదని మాజీమంత్రి కడియం శ్రీహరికి స్పష్టంచేశారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యలపై జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కౌంటరిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ దయతో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓ గుంట నక్క.. తనను బొచ్చు కుక్క అని విమర్శిస్తోందని అన్నారు. అవును నేను కుక్కనే.. నన్ను నమ్మిన కేసీఆర్‌కు విశ్వాసమైన కుక్కలా ఉంటా.. కానీ ఒక పార్టీలో గెలిచి అధికారం కోసం మరో పార్టీలోకి దుంకే నీలాంటి గుంటనక్కను మాత్రం కాను అంటూ సె-టైర్ వేశారు. బీఆర్ఎస్ రజతోత్సవాల్లో భాగంగా ఈ నెల 27వ తేదీన ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.. మండల పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన మీద నమ్మకం ఉంచి తనను గెలిపించిన ప్రజలు, నాయకులను కాపాడుకునేందుకు కాపలా కుక్కలా పనిచేస్తానని తెలిపారు. అలవిగాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించడంలో, ప్రజల భూములను కాపాడటంలో రేసు కుక్కలా ఉండి పోరాడతానని పేర్కొన్నారు.

## కొర్రమీను సాగు కొరకు దరఖాస్తుల స్వీకరణ

**– జిల్లా మత్స్యశాఖ అధికారి**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) :** మత్స్య పరిశ్రమలో పని చేస్తున్న ఔత్సాహికులు, మత్స్యకారులు,మత్స్య రైతులు, హోల్సేల్, రిటైల్ చేపల విక్రయదారులు, చేప పిల్లల ఉత్పత్తి చేయువారిలో ఆసక్తి గల వారి నుండి కొర్రమీను సాగును చేసేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుం దని జిల్లా మత్స్యశాఖ అధికారి వై.సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాను ముర్రెల్ క్లస్టర్గ ఏర్పాటు చేసేందుకు గుర్తించడం జరిగిందని, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా సాధారణ జనరల్ క్యాటగిరీ–40 శాతం, ఎస్.సి. ఎస్.టి.మహిళ క్యాటగిరీ–60 శాతం రాయితీపై 3 హచరి యూనిట్లు, 10 హెక్టార్లు చేపల పెంపకం చెరువులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులు మత్స్యశాఖ కార్యాలయంలో స్వీకరించడం జరుగుతుందని, వివరాలకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్–8లో గల జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న జెసిబి ట్రాక్టర్లు సీజ్



**బెల్లంపల్లి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి) :** అక్రమంగా మట్టి చేరవేస్తున్న నాలుగు ట్రాక్టర్లు ఒక జెసిబిని పట్టు కొని పోలీస్ స్టేషన్లో పెట్టడం జరిగిందని తాండూర్ మండ లం తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ తెలిపారు సోమవారం తాం దూరు మండలం కాసిపేట శివారు భూమిలో అక్రమంగా మట్టిని తీస్తున్న జెసిబి మట్టిని తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను గ్రామస్తుల ఫిర్యాదు మేర రెవెన్యూ సిబ్బంది మైనింగ్ సిబ్బంది పట్టుకొని తాండూర్ పోలీస్ స్టేషన్లో పెట్టడం జరిగిందని విచారణ నిమిత్తం ఎడి మైనింగ్ కు తెలియజేయడం జరుగుతుందని తాసిల్దార్ తెలియజేశారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కలిసిన ప్రజలు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లా పూర్ నియోజకవర్గం దుంది గల్ మున్సిపాలిటీ శంభీ పూర్లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు..ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.


## రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం నిరంతరం కొనసాగుతుంది

- గాంధీభవన్లో ప్రెస్ మీట్లో కూన శ్రీశైలం గౌడ్




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి) :** గాంధీభవన్లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిసి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ దేశంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం సమరసత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యాల కోసం నిరంతరం పోరాడుతోందని తెలిపారు. కేంద్రంలో భాజపా ప్రభుత్వం తీసుకుంటున్న దిష్టిబాటలపై తీవ్రంగా స్పందించిన నేతలు, దేశ రాజ్యాంగ విలువలను రక్షించుకోవాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు.

## పెరుగుతున్న బీపీ, షుగర్ బాధితులు..




**హైదరాబాద్, ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి) :** హెల్త్ ఆఫ్ ది నేషన్ 2025 పేరిట అపోలో హాస్పిటల్స్ ఐదవ ఎడిషన్ని విడుదల చేసింది. ఇందులో దేశ ప్రజల ఆరోగ్యానికి సంబంధించి కొన్ని కీలకమైన అంశాలు వెల్లడయ్యాయి. "లక్షణాల కోసం ఎదురుచూడకండి – నివారణ ఆరోగ్యాన్ని మీ ప్రాధాన్యతగా చేసుకోండి" అనే మెసేజ్తో ఈ నివేదికను విడుదల చేశారు. దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఆరోగ్యాన్ని పరీక్షించి దీన్ని రూపొందించారు. ఈ నివేదిక ఒక నిశ్శబ్ద మహమ్మారి గురించి తెలియజేసింది. లక్షణాలు కనిపించకపోయినప్పటికీ లక్షల మంది గుర్తించని దీర్ఘకాలిక వ్యాధులతో జీవిస్తున్నారు. గమనించదగ్గ విషయం ఏమిటంటే, 26% మంది రక్తపోటు సమస్యతో, 23% మంది మధుమేహంతో బాధపడుతున్నట్లు తేలింది. అయినప్పటికీ వారికి ఎలాంటి లక్షణాలు కనిపిం చట్లేదు. 2019లో 10 లక్షల మంది ఆరోగ్య పరీక్షలు చేసుకోగా 2024లో 25 లక్షల మంది హెల్త్ టెస్టులు జరుపుకున్నారు. అంటే వీరి సంఖ్య ఐదేళ్లలో దాదాపు 150% వృద్ధి చెందిదన్నమాట. ఇది ప్రజల్లో నివారణ ఆరోగ్యం పట్ల అవగాహన, ఆసక్తి పెంచుతోందని తెలియజేస్తోంది.

ఈ నివేదిక మూడు అత్యవసర ఆరోగ్య సవాళ్లపై దృష్టి సారించింది. కొవ్వు కాలేయ వ్యాధి, ఋతుస్రావం ఆగిన తర్వాత ఆరోగ్య క్షీణత, చిన్నారుల స్థూలకాయం రిపోర్ట్ అనే అంశాలు ఇందులో ఉన్నాయి. ఈ సందర్భంగా అపోలో చైర్మన్ ప్రతాప రెడ్డి మాట్లాడుతూ.. "ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన కుటుంబాలను సృష్టించేందుకు భారత్ ముందుకు రావాలి. ప్రతి ఇల్లు ఆరోగ్య కేంద్రంగా మారాలి. నివారణ ఆరోగ్య సంరక్షణ ఇకపై భవిష్యత్ ఆకాంక్ష కాదు. ఈ నివేదిక మన బాధ్యతను తెలియజేస్తోంది. ఆరోగ్య ప్రాధాన్యతను తెలియజేసే అంశాలను విద్యార్థులకు బోధించాలి. ఆరోగ్యాన్ని కూడా కుటుంబ దినచర్యల్లో భాగం చేయాలి. అప్పుడే వ్యాధుల చికిత్స నుండి ఆరోగ్య సంరక్షణకు మారగలం, రాబోయే తరాలకు దృఢమైన, ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని అందించగలం" అన్నారు.

**కాలేయ సమస్యలు.. :** ఎండి సునీతా రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్య పరీక్షలు జరిపిన వారిలో 66% మందికి కొవ్వు కాలేయం సమస్యలు ఉండగా.. వారిలో 85% మంది మద్యానికి దూరంగా ఉన్నారు" అని తెలిపారు.

## వరిధాన్యం కొనుగోలు కొరకు ముందస్తు ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ ఆదేశాల మేరకు వరిధాన్యం కొనుగోలు కొరకు రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి జిల్లా గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాలు, వ్యవసాయ, సహకార, రవాణా, మార్కెటింగ్ శాఖల అధికారులు, మెప్మా అధికారులతో కలిసి యాసంగి 2024–25 వరిధాన్యం కొను గోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి నాణ్యమైన వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. యాసంగి 2024–25 సంవత్సరానికి గాను గ్రేడ్ ఎ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వేసవి అయినందున నీడ, త్రాగునీరు ఇతర సౌకర్యాలు కల్పించడంతో పాటు ఓ. ఆర్.ఎస్., మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. తూకము చేయడానికి వినియోగించే కాంటా, బాట్లు, తేమ శాతాన్ని పరిశీలించే మాయిశ్చర్ మీటర్, ప్యాడీ క్లీనర్లు, డిజిటల్ మైక్రో మీటర్, గన్నీ సంచులు సమకూర్చుకోవాలని, అకాల వర్షాల నుండి ధాన్యాన్ని రక్షించుకోవడానికి అవసరమైన టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో కనీసం 25 టార్పాలిన్లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ధాన్యం తూకం చేయడానికి ముందే సంబంధిత రైతు వద్ద నుండి కూపన్, బ్యాంక్ పాస్ పుస్తకం, ఆధార్కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం నకలు ప్రతులను తీసుకోవాలని, ఇట్టి వివరాలను ట్యాబ్లో నమోదు చేసి ధాన్యం కొనుగోలు చేసి రశీదు జారీ చేయాలని తెలిపారు. సన్నరకం, దొడ్డురకం ధాన్యాన్ని వేర్వేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేయాలని తెలిపారు. కేంద్రానికి వచ్చిన గన్నీ సంచులను సరి చూసుకొని రిజిస్టర్లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. వరిధాన్యం కొనుగోలు వివరాలను ప్రతి రోజు ట్యాబ్లలో తప్పనిసరిగా నమోదు చేయాలని, నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. సన్నరకం ధాన్యం నిల్వ చేసే గోనె సంచులను ఎర్ర రంగు దారంతో, దొడ్డురకం ధాన్యం నిల్వ చేసే గోనె సంచులను ఆకుపచ్చ రకం దారంతో కుట్టువేయాలని, సన్నరకం ధాన్యం నింపే గోనె సంచులను 'ఎస్' అని ముద్రించడంతో పాటు కొనుగోలు కేంద్రం కోడ్ రాయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు నీరు నిల్వ లేని ఎత్తైన ప్రదేశాలలో వాహన రాకపోకలకు అనువుగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో కేంద్రం పేరు, కోడ్, మద్దతు ధర, నాణ్యత ప్రమాణాలతో కూడిన ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతులు కల్లాలలో ధాన్యాన్ని ఆరబెట్టి తప్ప, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనల ప్రకారం పరిశీలించుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.కౌలు రైతులు పట్టేదారుతో కలిసి సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారి వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాతనే కొనుగోలు కేంద్రాలకు రావాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు ప్రక్రియకు కావలసిన తూకం యంత్రాలు, తేమ శాతం మీటర్లు, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లను తీసుకోవాలని, వ్యవసాయ శాఖ పరిధిలో సన్నరకం,దొడ్డురకం గుర్తించి ధృవీకరణ పత్రం అందించాలని, పంట కోత సమయంలో హార్వెస్టర్ నియంత్రణ వ్యవసాయ విస్తరణ అధికారులు చేపట్టడంతో పాటు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తూనికలు, కొలతల శాఖ ద్వారా పరీక్షించబడి ధృవీకరించబడిన తూకం యంత్రాలను మాత్రమే కొనుగోలు ప్రక్రియలో వినియోగించాలని, కొనుగోలు కేంద్రాలలో మాన్యువల్ తూకం జరుగకుండా డిజిటల్ తూకం యంత్రాల ద్వారా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఐ.కె.పి.ఆధ్వర్యంలో 104 దొడ్డురకం, 90 సన్నరకం కొనుగోలు కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా 80 దొడ్డురకం, 39 సన్నరకం, మెప్మా అధ్వర్యంలో 4 దొడ్డురకం, 2 సన్నరకం కొనుగోలు కేంద్రాలతో మొత్తం 319 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. బ్యాంక్ గ్యారంటీ ఇచ్చిన వారికి, సి.ఎం.ఆర్.డెలివరీ సకాలంలో చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం కేటాయింపు జరుగుతుందని తెలిపారు. గన్నీ సంచుల నిర్వహణ పక్కదారి పట్టకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు, ఎ.పి.ఎం.లు, సి.సి.లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శులు, పర్యవేక్షక అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన ఆరంభాలు ఆశాజనక భవితవ్యాలు : జిల్లా కలెక్టర్






**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా "ఆరోగ్యకరమైన ఆరంభాలు ఆశాజనక భవితవ్యాలు" అనే నినాదంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కార్యక్రమ గోడప్రతులను జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి జి.సత్యం, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1948 ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేయబడినందున ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పునరుత్పత్తి శాతం తగ్గుతుందని, ఈ పరిస్థితి ఆందోళన స్థాయిలో ఉన్నందున మాతా–శిశు సంరక్షణ అత్యంత ముఖ్యమైన అంశంగా తీసుకొని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. తల్లి–బిడ్డ లను ఒకే యూనిట్గా తీసుకొని సేవలు అందించాలని, దేశ సుస్థిర, సుసంపన్న భవిష్యత్తు నిర్మాణానికి, మానవ జాతి మనుగడకు తల్లి–బిడ్డలు అత్యవసరమని, మాతృ, నవజాత శిశువులు, 5 సం?ల లోపు పిల్లల మరణాలను తగ్గించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. నాణ్యమైన ప్రసూతి సంరక్షణ, స్త్రీకి సురక్షిత గర్భధారణ, ఆరోగ్యకరమైన ప్రసవం ప్రాథమిక హక్కులు అని, ఆరోగ్యంగా పుట్టిన బిడ్డ ఆరోగ్యకరమైన వారిగా, యువతగా మనకు కనిపిస్తుందని, ఒక దేశం అభివృద్ధి చెందిందని చెప్పే ప్రాతిపదిక ఆ దేశపు శిశు మరణాల రేటుపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. మాతా శిశు మరణాలను నివారించేందుకు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడం, ఆరోగ్య కార్యకర్తలకు, వైద్యులకు శిక్షణ అందించడం, అందుబాటులో ఆరోగ్య కేంద్రాలు, నాణ్యమైన ప్రసవ పూర్వ సేవలు, గర్భిణీగా ఉన్నప్పుడు 16–22 వారాల మధ్య టిఫా స్కాన్ చేయడం ద్వారా గర్భస్థ పిండం పెరుగుదల, సమస్యలను ముందుగా గుర్తించవచ్చని, జిల్లాలో అల్ట్రాసౌండ్, రక్త, మూత్ర పరీక్షలు, రక్తపోటు, రక్తంలో చక్కర శాతం, హెచ్.బి., ఎ.జి., హెచ్.ఐ.వి. పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రసవం అనంతరం వైద్య సేవలు అందిస్తున్నామని, నవజాత శిశువు సంరక్షణ కోసం పుట్టిన వెంటనే వీలైనంత త్వరగా తల్లి పాలు అందించడంతో పాటు బిడ్డ శరీర ఉష్ణోగ్రత కాపాడటం, బొడ్డు తాడు సంరక్షణ చర్యలు చేపడుతూ చిన్న పిల్లల వైద్య నిపుణుల ద్వారా సేవలు అందిస్తున్నామని అన్నారు. కుటుంబ నియంత్రణలో మహిళలు తమ పునరుత్పత్తి, ఆరోగ్యం గురించి సమాచారంతో పాటు కుటుంబ నియంత్రణ సేవలు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. మాతా శిశు సంరక్షణలో దేశంలో తెలంగాణ, రాష్ట్రంలో మంచిర్యాల జిల్లా ముందు స్థానంలో ఉందని, జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా చేపట్టిన ఆరోగ్య కార్యక్రమాలలో తల్లి–బిడ్డ ఆరోగ్యంలో ఎంతో మార్పు వచ్చిందని, ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభయాన్, జనని శిశు సంరక్షణ, జనని సురక్ష యోజన, ఆరోగ్యలక్ష్మి, రాష్ట్రీయ బాల స్వాస్త, సురక్షిత మాతృత్వం కార్యక్రమాల ద్వారా సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడం, సిజేరియన్లను తగ్గించడం, నవజాత శిశు సంరక్షణ కోసం ప్రత్యేక ఎస్. ఎన్.సి.యు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం, హైరిస్క్ గర్భవతులను గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరు ప్రభుత్వ ఆసుపత్రులలో, ఆశ, ఆరోగ్య కార్యకర్తల ద్వారా వైద్య సేవలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు అనిత, ప్రసాద్, కృపాబాయి, సీతారామరాజు, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోలేటి సింగరేణి ఓపెన్ కాస్ట్లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి

- ఎకరాకు 25 లక్షలు కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలి బిజెపి డిమాండ్
- కేసరి ఆంజనేయులు గౌడ్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి



**కొమురం భీం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి :** కొమురం భీం జిల్లా రెబ్బెన మండలం గోలేటి మరియు సోనాపూర్ శివారులో సింగరేణి ఓపెన్ కాస్ట్లో ముంపు నకు గురవుతున్న భూములకు సింగరేణి యాజమాన్యం ఎకరాకు 25 లక్షల రూపా యల నష్టపరిహారంతో పాటు సింగరేణి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ పేరుతో భూమి తీసుకుంటున్న రైతులకు ఎకరాకు కేవలం 7 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని చూస్తుందని ఇది చాలా తక్కువ ధరణి బయటి మార్కెట్లో ఎకరాకు 20 లక్షల రూపాయలకు ఎక్కడ తక్కువ లేదని గోలేటిలో మార్కెట్ విలువ మినిమం 20 లక్షల వరకు ఉందని దానికి సింగరేణి మూడు రేట్లు చెల్లించాల్సి ఉన్నప్పటికీ తక్కువ ఉన్న భూమి విలువ చూపించి రేటు కట్టి మేము రెండు రేట్లు అధికంగా ఇస్తున్నామని రైతులను మోసం చేస్తుందన్నారు సింగరేణి యాజమాన్యం కొంతమంది బ్రోకర్లను నియమించుకొని కాస్తు. పట్టాదారు అటవీ భూమి పేరుతో దళిత గిరిజన బిసి వర్గాలు భూమి సాగు చేస్తున్నా రైతులను భయభ్రాంతులకు గురి చేస్తుందని రైతుల మధ్య గొడవలు సృష్టిస్తున్నారని రెవెన్యూ అధికారులకు సంబంధాలు లేకుండానే సింగరేణి తన బ్రోకర్ల ద్వారా నోటీసులను అందజేసి బలవంతంగా సంతకాలు పెట్టిస్తున్నారని ఇది చట్టా ఉల్లంఘన కాదా అని అన్నారు. రైతుల నుండి తక్కువ రేటుకు భూమిని కాజేయడానికి సింగరేణి ప్రయత్నిస్తుందని మార్కెట్ విలువతో పాటు ఎకరానికి 25 లక్షల నష్టపరిహారం ఇచ్చి కుటుంబంలో ఒకరికి సింగరేణి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు జిల్లా కలెక్టర్. ఆర్డీవో చొరవ తీసుకొని రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము లేనిపక్షంలో రైతులకు న్యాయం జరిగే వరకూ రైతుల పక్షాన బిజెపి న్యాయ పోరాటం చేస్తుందని అన్నారు కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నవీన్ గౌడ్ సిడం ధర్మ పటేల్ సీడం జైతూ నారా నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావుతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామానికి చెందిన జాడి శ్రీనివాస్ తన తండ్రి పేరిట నస్పూర్ శివారులో భూమి ఉందని, ఆయన మరణించినందున అట్టి భూమిని తన తల్లి పేరిట విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం కామన్పల్లి గ్రామానికి చెందిన నీల సత్తవ్వ తాను ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నానని, చిరునామాలో గ్రామం పేరు పొరపాటున కవ్వాల్గా నమోదు అయిందని, ఈ తప్పును సవరించి తనకు రుణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం నంనూర్ గ్రామానికి చెందిన మేకల గట్టయ్య తాను గత 50 సంవత్సరాలుగా తన సొంత భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నానని, ఇట్టి భూమికి తనకు పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం అక్కలపల్లి గ్రామానికి చెందిన చాపిడి అర్జయ్య తనకు గల భూమిని తన నలుగురు కుమార్తెలకు రిజిస్ట్రేషన్ దస్తావేజుల ద్వారా దానంగా ఇచ్చానని, వారి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసి వారికి పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బహుజన్ ముక్తి పార్టీ ప్రతినిధి మొయ్యి వేణుగోపాల్ తన దరఖాస్తులో జిల్లాలోని మందమర్రి శివారులో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని, ఈ విషయపై విచారించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరారు. మంచిర్యాల పట్టణం రాంనగర్ ప్రాంతానికి చెందిన ఇప్పల లచ్చయ్య తన భార్యకు వైద్య సేవల నిమిత్తం చెల్లించిన నగదును ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు చెందిన పుల్లూరి సుధాకర్ తమ వార్డులో చేపట్టిన వరద నీటి కాలువ, మురుగ కాలువల నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన మురిమడుగుల ఇమ్మాన్యుయేల్ తనకు గల భూమి నిషేధిత జాబితాలో నమోదు అయిందని, తొలగించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం హన్మంత పల్లి గ్రామానికి చెందిన గుమ్ముల రాజేశ్వరి తన భర్త గల్ఫ్ దేశానికి ఉపాధి కోసం వెళ్ళి అకస్మాత్తుగా మృతి చెందాడని, జి.ఓ. ప్రకారం పరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తెలంగాణ ఎరుకల ప్రజా సమితి ప్రతినిధులు తమ దరఖాస్తులో ఎరుకుల కులస్తులకు ఎస్.సి., ఎస్.టి. మానిటరింగ్ కమిటీలో చోటు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## జనహిత అన్నపూర్ణ 328వ సారి అన్నదాన కార్యక్రమం


- పేరపల్లి ఉదయ్ కుమార్ జయంతి సందర్భంగా అన్నదానం





**బెల్లంపల్లి, ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 328 వ సారి సోమవారం రోజున బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 328వ సారి దాతల కోరిక మేరకు దాత కీ.శే. పేరపల్లి ఉదయ్ కుమార్ జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మరియు జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్ కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత నకిలీ పత్తి విత్తనాల సరఫరాను అరికట్టాలి



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి, ఏప్రిల్ 07( ప్రజా జ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నిషేధంలో ఉన్నటువంటి బీజీ–? (గ్లైసిల్)నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకొని రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రేకి వినతి పత్రం అందజేసిన బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో ప్రధాన పంటగా దాదాపు 3.50 లక్షల ఎకరాల్లో ప్రత్తి ని సాగుచేస్తున్నారు అయితే కొందరు అక్రమార్కులు అడ్డదారిలో డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ నుండి నిషేధిత బీజీ–??? నకిలీ ప్రత్తి విత్తనాలను మరియు గడ్డి మందులను దిగుబడి చేసుకొని మన జిల్లాలో అమాయక రైతులకు అంటకడుతున్నారు అయితే ఈ ప్రత్తి విత్తనాలు సాగుతో పాటు గడ్డి మందులు వినియోగంతో భూసారం తగ్గి క్యాన్సర్ కారకాలు భూమిలో పెరుగుతాయని అనేక పరిశోధనలో తేలింది దీంతో నిపుణుల సూచన మేరకు ఈ నకిలీ ప్రత్తి విత్తనాలు గడ్డి మందులపై ప్రభుత్వం నిషేధం విధించింది ఈ విత్తనాల సాగుతో తాత్కాలికంగా వ్యయం తగ్గినా దీర్ఘకాలికంగా కలిగే నష్టాలే ఎక్కువ. రైతులకు అవగాహన లేకపోవడంతో వ్యాపారులు చెప్పింది విని ఎక్కువగా మోసపోతున్నారు కావున ఈ నెల(మే–జూన్) రోజులే వ్యవసాయా నికి కీలకం రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తారు కాబట్టి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎక్కడికక్కడ వాహనాలు తనిఖీ లు పకడ్బందీగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేసి గ్రామ స్థాయిలో కార్డన్ సెర్చ్లు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము అదేవిధంగా నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు జిల్లా కలెక్టర్ గారు, పోలీసులు,వ్యవసాయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నకిలీ విత్తనాలని పూర్తిగా అరికట్టాలని మనవి చేశారు వినతి పత్రం అందజేసిన వారిలో యువ నాయకులు బొట్టుపల్లి సాయికృష్ణ, పిప్పిరి సమ్మన్న, టోబ్రే శ్రీకాంత్ నరేష్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్



గద్వాల ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి ప్రతినిధి):ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (37) ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు.వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయ ముఖద్వారం నిర్మాణానికి శంకుస్థాపన



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి కీర్తిశేషులు నాగర్ కర్నూల్ మాజీ సర్పంచ్ వంగా శరత్ గౌడ్ (శరత్ బాబు) జ్ఞాపకార్థం నాగర్ కర్నూల్ పట్టణం లోని హౌసింగ్ బోర్డ్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ముఖద్వారాన్ని వంగ శరత్ బాబు జ్ఞాపకార్థం నిర్మించేందుకు ఆయన సతీమణి వంగా రామలత,కుమార్తె సాహితి సోమవారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శంకుస్థాపన చెసారు.

## ప్రజావాణికి 25 ఫిర్యాదులు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్07:నారాయణపేట జిల్లా ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం,ఆర్. డి. ఓ.రాంచందర్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సన్మానం



అడ్డాకుల. ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) గత వారం రోజులుగా కందూరు గ్రామంలో సామాజిక, పారిశుద్య కార్యక్రమాలు చేపట్టిన పాలమూరు యూనివర్సిటీ (యూనిట్ 6) ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో ఈ. ఓ రాజేశ్వర శర్మ, ప్రోగ్రాం ఆఫీసర్ చిన్నాదేవి, – దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వీణధరి, ఆలయ ప్రసిడెంట్ రవీందర్ శర్మ, నాగిరెడ్డి, రవీందర్ రెడ్డి, నరేందర్, సత్యనారాయణ రెడ్డి, శ్రీహరి, దామోదర్ రెడ్డి, రాములు, బుచ్చన్న, పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్





నాగర్ కర్నూలు, ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ భవనంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. అమరేందర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో నమోదయ్యే ప్రజల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు తక్షణమే పరిష్కరించాలని,ప్రజావాణి సమస్యలపై అధికారులు స్పందిస్తూ,ఫిర్యాదుదారులకు సరైన సమాచారం అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు.నేటి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ మొత్తం 46 దరఖాస్తులను సమర్పించారు.ఈ దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్,వివిధ శాఖల సూపరింటెండెంట్లు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా చర్యలు తీసుకోవాలి

– చిన్నపిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు పాటించాలి – మధ్యాహ్నం 12 నుండి 3 గంటల వరకు బయట తిరగొద్దు

– వేడిని తట్టుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలి – జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





నాగర్ కర్నూల్, ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని సమావేశ భవనంలో వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఆరోగ్య శాఖ వారు నిర్వహించిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవసహాయంలతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభమై జిల్లాలో తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.అధిక ఉష్ణోగ్రతల ప్రభావం నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,అవసరం ఉంటే తప్ప బయటకు వెళ్లకూడదని,వృద్ధులు,చిన్న పిల్లలు ఎండలోకి వెళ్లకుండా చూడాలని,తరచుగా నీరు,పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని,వదులు మరియు కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు.ఎండలో చెప్పులు వేసుకుని నడవాలని,తువాలు లేదా గొడుగులను ఉపయోగించాలన్నారు.మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు వేడి తీవ్రంగా ఎక్కువగా ఉంటుందని,ఆ సమయంలో ప్రయాణాలు నివారించాలన్నారు. అల్కహాల్, టీ, కాఫీ, శీతల పానీయాలను తక్కువగా తీసుకోవాలని,అధిక మాంసకృత్తులు కలిగిన ఆహార పదార్థాలను నివారించాలని, ఎండ కారణంగా అస్వస్థతకు గురైనవారు వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్య సహాయం పొందాలని సూచించారు. వడదెబ్బలకు తగిన ప్రథమ చికిత్స త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్సా కిట్లు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్య కేకేంద్రాల్లో అంబులెన్సులు,వైద్య బృందాలు సిద్ధంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని, వడ-గాల్పుల నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు.ప్రతి కార్యాలయంలో తప్పనిసరిగా తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీలో పని చేసే సిబ్బందికి, పనుల నిర్వహణ సమయంలో అవసరమైన నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని,రైతులు, వ్యవసాయ కూలీలు, ఇండ్ల నిర్మాణం చేసే చోట, పనిచేసే ప్రదేశాలలో తప్పనిసరిగా నీడ వసతి ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి,కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నేరస్తునికి యావజ్జీవ

# కారాగార శిక్ష: ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్




నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్07:సోమవారం రోజు నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నేరస్తుడైన జోగు వెంకయ్య ఏ వెంకట్ రాములు తండ్రి హన్మన్న వయస్సు 42 సం.లు పై హత్య నేరము నిరూపణ అయినందున నేరస్తునికి యావజ్జీవ కారగార శిక్షతోపాటు, 5000/- రూపాయల జరిమానా విధించడం జరిగింది అని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు.

**కేసు వివరాలు:**


మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మనికొండ వెంకటమ్మ భర్త గోవింద్,నా భర్త గోవిందు మొదటి భార్యకు ఇద్దరు ఆడపిల్లలు పుట్టక ఆమె చనిపోయినందున నన్ను రెండో వివాహం చేసుకున్నాడు. పెద్ద పాప వివాహం అయిపోయింది, చిన్న కూతురు మని గొల్ల కృష్ణవేణి డి/ఓ గోవింద్, వయస్సు 24 సం.లు చూపు సరిగ్గా లేదు, కాలు అంగవైకల్యం ఉన్నందున ఆమె వివాహం చేయలేదు గత 12 ఏళ్లుగా నేను నా భర్త హైదరాబాదులో కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాము.నా కొడుకుతో ఉంటున్న నా కూతురు 13.02.2022 నాడు మేము పనికి వెళ్లాక అక్కడే పని చేస్తున్న జోగు వెంకట్రాములు నా కూతురుకి మాయ మాటలు చెప్పి తీసుకువెళ్లాడని తెలిసి, వెంటనే రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లో 15. 02.2022 నాడు ఫిర్యాదు ఇవ్వగా, 18.02.2025 నాడు సాయంత్రం దాదాపు 4 గంటల సమయంలో మా బంధువు గొల్ల రాజు ఫోన్ చేసి మీ కూతురు కాలిన గాయాలతో మద్దూరు ప్రభుత్వ ఆసుపత్రిలతో ఉన్నదని చెప్పాగా మేము వెంటనే హైదరాబాద్ నుండి బయలుదేరామని మా కూతుర్ని మెరుగైన చికిత్స కోసం అక్కడినుండి నారాయణపేట ప్రభుత్వ హాస్పటల్ కి మరియు అక్కడినుండి మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపగా మేము హాస్పిటల్ కి వచ్చి మా కూతుర్ని ఏమైంది అని అడగగా... ఆమె నన్ను వింజమూర్ కు చెందిన జోగు వెంకట్ రాములు అనే వ్యక్తి మద్దూర్ గురుకుల హాస్టల్ శివారులోని చెట్ల పొదల్లో తీసుకెళ్లి బలవంతం చేయడానికి ప్రయత్నించగా నేను నిరాకరించడంతో నా పై పెట్రోల్ పోసి నిప్పు పెట్టాడని తెలపగా 19.02.2022 నాడు చనిపోయిందని మా కూతురు చనిపోవడానికి కారణమైన వెంకటరాములపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మద్దూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి మద్దూర్ ఎస్సై ఎం నరేష్ కేసు నమోదు చేయగా,అప్పటి కోస్గి సీఐ జనార్ధన్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో ఛార్జ్ సీటు నమోదు చేశారు. డీఎస్పీ లింగయ్య సూచనల మేరకు ప్రస్తుత కోస్గి సీఐ సైదులు,ఎసై విజయ్ కుమార్ ల ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏ ఎసై కృష్ణయ్య గౌడ్,సి డి ఓ లు విజయ్ కుమార్, నరసింహులు కోర్టులో సాక్షులను క్రమ పద్ధతిలో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం రుజువైనందున ఈరోజు తేదీ:07.04.2025 నాడు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎండి.రఫీ నేరస్తునికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు 5000/-రూ.జరిమానా విధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ఈ కేసులో నేరస్తునికి శిక్ష పడడంలో కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్, పోలీస్ అధికారులు,సిబ్బందిని ఎస్పీ అభినందించి త్వరలో రివార్డ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# సజావుగా టెన్త్ మూల్యాంకనం ప్రారంభం

– తొలిరోజు 7018 జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి – డీఈఓ రమేష్ కుమార్







నాగర్ కర్నూల్, ఏప్రిల్ 7ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పేపర్లు మూల్యాంకనం సోమవారం ప్రారంభమైందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు.లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమైన జవాబు పత్రాల మూల్యాంకనమును 25 తరగతి గదుల్లో ఈ ప్రక్రియను సజావుగా నిర్వహిస్తున్నామనిమొత్తం 384 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు,64 మంది చీఫ్ ఎగ్జామినర్లు,130 మంది, స్పెషల్ అసిటెంట్లు,50 మందిని అదనంగా పరీక్ష పేపర్ల దిద్దుబాటు ప్రక్రియలో ఉన్నాయని నాగర్ కర్నూల్,వనపర్తి జిల్లాలు చెందిన సబ్జెక్టు ఉపాధ్యాయులను నియమించడం జరిగిందనివీరందరూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు వచ్చిన సుమారు 1,3,4461 విద్యార్థుల పేపర్లు ఈనెల 15వ తేదీ నాటికి దిద్దాల్సివుంటుందన్నారు.స్పాట్ కేంద్రాన్ని పరిశీలించి మూల్యాంకనం జరుగుతున్న ప్రక్రియ ను పరిశీలించి అధికారులకు సూచనలు చేసారు. సోమవారం తొలిరోజు రెగ్యులర్ విద్యార్థులు పరీక్ష పేపర్లు తెలుగు 913, హిందీ 1044, ఇంగ్లీష్ 634, లెక్కలు 1043, ఫిజికల్ సైన్స్ 1464, బయోసైన్స్ 843, సోషల్ 1077 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు డిఇఒ డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడికి రోజుకు 40 పేపర్లను మాత్రమే దిద్దేందుకు వీలు ఉంటుందన అత్యంత పకడ్బందీగా మూల్యాంకన కార్యక్రమాన్ని జిల్లాలో సజావుగా పూర్తి చేయాలని ఉపాధ్యాయులను డిఇఓ ఆదేశించారు.

## మూర్ఛ వ్యాధితో యువకుడి మృతి



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి మూర్ఛ వ్యాధితో ఓ యువకుడు మృతిచెందిన ఘటన నాగర్కర్నూల్ జిల్లా పరిధిలోని కోడేరు మండలంలో చోటుచేసుకంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కోడేరు మండల కేంద్రానికి చెందిన మిద్దె మహేశ్ (20) గత కొంతకాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నాడు. ఆదివారం బహిర్భూమికని నడుచుకుంటూ వెళ్తుండగా ఒక్కసారిగా అతడికి ఫిట్స్ రావడం తో ప్రధాన రహదారి పక్కన ఉన్న మురుగు కాలువలో పడిపోయాడు.ఆ సమయం లో అక్కడ ఎవరు లేకపోవడంతో మృతిచెందాడు.ఆ సమయంలో ఎవరైనా చూసి ఉంటే అతడి ప్రాణం దక్కేదని గ్రామస్థులు తెలిపారు.

## పలు భౌతికకాయలకు నివాళులర్పించిన బాస్ హనుమంత నాయుడు





గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 07:జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలో గట్టు మండలం బల్గేరా గ్రామంలో చెడుకు భీమయ్య,గద్వాల కేంద్రంలో రామ్ నగర్ కు చెందిన మణెమ్మ, పూడూరు గ్రామంలో బోయ కృష్ణ,వీరంతా చనిపోయిన విషయం తెలుసుకున్న గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బాస్ హనుమంతు నాయుడు వెంటనే వారి యొక్క గ్రామాలకు వెళ్లి భౌతికాయాలకు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.బాసు హనుమంతు నాయుడు వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇతరులు తదితరులు ఉన్నారు.

### క్రిస్టియన్ యువతకు వివిధ కోర్సులలో శిక్షణ ఇచ్చుటకు గుర్తింపు పొందిన శిక్షణ భాగస్వామ్య

## సంస్థల నుండి దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):గద్వాల జిల్లా నిరుద్యోగ క్రిస్టియన్ యువతకు వివిధ కోర్సులలో శిక్షణ ఇచ్చుటకు గుర్తింపు పొందిన శిక్షణ భాగస్వామ్య సంస్థల నుండి దరఖాస్తుల స్వీకరణ తేదీని ఈనెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి యం.పి.రమేష్ బాబు ప్రకటనలో తెలిపారు.ట్రైనింగ్ ఎంప్లాయిమెట్ మరియు ప్లేస్మెంట్ ప్రోగ్రాం పథకంలో భాగంగా 10వ తరగతి మరియు ఆపై తరగతులు చదివిన క్రిస్టియన్ నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చుట కొరకు ఎన్ ఎస్ డి సి,టి ఏ ఎస్ కె,ఈ జి ఎం ఎం,ఎం ఈ పి ఎం ఏ,ఎన్ ఐ-ఎం ఎస్ ఎం ఈ ద్వారా గుర్తింపు పొందిన శిక్షణ భాగస్వామ్య సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.దరఖాస్తులను మేనేజింగ్ డైరెక్టర్,తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్,హైదరాబాద్ గారి కార్యాలయంలో సమర్పించాల్సిందిగా కోరారు.ఇతర వివరాలకు 7013032567 ను సంప్రదించాల్సిందిగా తెలిపారు.

## సన్నబియ్యం పథకం చాలా గొప్పది

– కలెక్టర్ సిక్తా పట్నాయక్



నర్వ ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ప్రారంభించిన సన్న బియ్యం పథకం చాలా గొప్పదని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని లంకాల గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తో కలిసి ప్రారంభించారు.అనంతరం సన్న బియ్యం లబ్ధిదారు రేణుక ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు.అంతకు ముందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... సన్న బియ్యం పథకం గొప్పదని, సీఎం రేవంత్ రెడ్డి పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని ఆమె తెలిపారు.రేషన్ కార్డుదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఇద్దరిని టెక్నికల్ అసిస్టెంట్లను సరెండర్

మల్దకల్/గద్వాల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యాలయంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లు అనూష ఇబ్రహీంలను జిల్లా డిఆర్డిఓ ఆఫీస్ కి సరెండర్ చేసినట్లు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి తెలిపారు.వీరు విధుల పట్ల నిర్లక్ష్యం,కూలీలకు పని కల్పించకపోవడం, ఫీల్డ్ కు వెళ్లకపోవడం,సమావేశాలకు గైర్హాజరు కావడం పట్ల వారిని సరెండర్ చేసినట్లు ఆయన తెలిపారు.అదే విధంగా కేటిదొడ్డి మండలంలో పలువురు టెక్నికల్ ఆఫీసర్ లకు షోకాజ్ నోటీసులు అందినట్లు సమాచారం.

## సిటీ పోలీస్ యాక్ట్-30ని వెనక్కి తీసుకోవాలి

• బిఆర్ఎస్ అధ్యక్షులు మండల సురేందర్



**భీమదేవరపల్లి ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి :** సిటీ పోలీస్ యాక్ట్ –30 ని వెనక్కి తీసుకోవాలనీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మీద, బిఆర్ఎస్ కార్యకర్తల మీద కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలు అమలు చేయ చేతగాక అడిగే వాళ్ళ మీద అక్కస్సు వెళ్లగక్కుతున్నాడు. ప్రశ్నించే గొంతులను నొక్కి పెడుతున్నాడు. ప్రతిపక్ష నాయకులపై బిఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెడుతూ పోలీసు వ్యవస్థను తన సొంత ఏజెండాకు వాడుకుంటున్నాడు. భారత రాష్ట్ర సమితి ఆవిర్భవించి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండలం లో నిర్వహించబోతున్న రజితోత్సవ మహాసభను అడ్డుకోవడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నాడు. దీనిలో భాగంగానే వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేత వరంగల్ కమిషనరేట్ పరిధిలోని ప్రాంతాల్లో ఏప్రిల్ 6 నుండి మే 5 వరకు నెలరోజులపాటు ఎలాంటి సభలు సమావేశాలు జరపకుండా మైకులు పెట్టకుండా సిటీ పోలీస్ యాక్ట్ – 30 అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయించాడు. బిఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులు. ఏనాడు కేసులకు, పోలీస్ యాక్టులకు భయపడరు. సభపై ముఖ్యమంత్రి చేసే కుటిల ఎత్తులను తిప్పి కొడతాం. మా నాయకుడు ఒడితల సతీష్ కుమార్ నాయకత్వంలో లక్షలాదిమంది కెసిఆర్ అభిమానులను సభకు తరలించి కెసిఆర్ పై అభిమానాన్ని చాటుకుంటాం. పార్టీలకతీతంగా కేసీఆర్ అభిమానులు ఈ సభకు స్వచ్ఛందంగా రాబోతున్నారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించకుండా, ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీ గొంతు నొక్కే చిల్లర పనులు మానుకోవాలని హెచ్చరిస్తూ, సిటీ పోలీస్ యాక్ట్ – 30 నీ వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

నర్సతండా ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం




**బయ్యారం, ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నర్స తండాలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, జడ్పీ ఎచ్ ఎస్ ఉప్పలపాడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా బోడ మోక్షిత్, నర్స తండా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా భూక్య పవిత్ర, ఉపాధ్యాయులుగా గుగులోత్ ఇందు,గూగులోత్ షణ్ముఖ ప్రియా, ఫిజికల్ ఏడ్యూకేషన్ టీచర్ గుగులోత్ అశ్విత్, ప్రధానోపాధ్యాయులు భావ్ సింగ్, సహ ఉపాధ్యాయులు అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్త గృహ నిర్మాణం కోసం భూమి పూజ

పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ నాయకులు ఉబ్బని సింహాద్రి సోదరుడు ఉబ్బని కుమార్ నూతన ఇంటి నిర్మాణనికి సోమవారం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని, కొబ్బరికాయ కొట్టి, నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభించి, ఆశీర్వదించిన ఎస్.అర్.అర్. ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో పెద్దమ్మ దేవాలయానికి 50వేల రూపాయల విరాళం


ఎస్. ఆర్. ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి



**రాయపర్తి, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం పెద్దమ్మ తల్లి పండుగ ఉత్సవాలకు ఎస్.అర్.అర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50,000 రూపాయలు ఆర్థిక సహాయం రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలోస్థానిక ముదిరాజ్ కుల సంఘము వినతి మేరకు త్వరలో జరుగనున్న పెద్దమ్మ తల్లి పండుగ ఉత్సవాలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం కమిటీ నాయకులకు 50,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, చిల్వేర్ సాయి గౌడ్, కోలా సంపత్, ఎల్లస్వామి,స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి పార్టీ ముఖ్య నాయకులు చిప్ప శ్రీనివాస్, పాలేపు శ్రీనివాస్, తాటికాయల భాస్కర్, బీముని యాదగిరి పాల్గొన్నారు.

## తక్కలపల్లి సుభద్ర దేవికి ఘన నివాళి

• దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ప్రదీప్ రావు



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి):** బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మేనత్త తక్కలపల్లి సుభద్ర దేవి అకాల మరణం చెందారు. సోమవారం ప్రదీప్ రావు సుభద్ర దేవి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కర్నే రవీందర్, కందిమల్ల మహేష్, బోరిగం నాగరాజు, ఆకుతోట రాజు, పుధారి అజయ్, కర్నె వాసుదేవ్, లక్కాకుల రాజు, ఆదిత్య చిన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవం కొరకు రాజీలేని పోరాటం చేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్

◆ చరిత్రత్మక బహిరంగ సభ నిర్వహిస్తాం.. ◆ మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి..





**ఎల్కతుర్తి ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :** తెలంగాణకు ద్రోహం చేయడానికి పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పేర్కొన్నారు. ఈనెల 27న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల నేపథ్యంలో సోమవారం ఆయన మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఏర్పడిన తొలినాళ్లలో అనేక భయాందోళనలకు గురిచేసారని వీటన్నింటినీ పటాపంచాలు చేస్తూ కేసీఆర్ పరిపాలన కొనసాగిందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో సంక్షేమం సంక్షోభంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కుతూ అభివృద్ధిని అరాచకంగా మార్చిందని దుయ్యబట్టారు. సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దు గుర్రాల బండిలా ముందుకు తీసుకువెళ్తామని ఎన్నికల హామీల్లో ప్రకటించి ఇప్పుడు గాలికి వదిలేశారని విమర్శించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ద్రోహం చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లోనే 1,60,000 కోట్ల అప్పులు తెచ్చారని విమర్శించారు. వీళ్లు తెచ్చే అప్పులు పర్సంటేజీలు, ఢిల్లీ పెద్దలకు ముడుపులు అప్పచెప్పడానికేనని విమర్శించారు. హైడ్రా విధ్వంసంతో ప్రజలు గగ్గోలు పెట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. కెసిఆర్ పరిణతి చెందిన నాయకుడు కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వానికి గడువు ఇచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రయోజనాలు నేడు అదో పాతాళానికి చేరాయని తెలిపారు. ప్రజా వేదికగా ప్రభుత్వం మెడలు వంచి అన్ని మోసాలను ప్రజలకు ఈ సభ ద్వారా తెలియజేస్తామని వివరించారు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు మాట్లాడుతూ సభకు పోలీసుల అనుమతి విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని పేర్కొన్నారు. 50వేల వాహనాల పార్కింగ్కు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల నీళ్ల సీసాలు సభకు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతం సదానందం, రాష్ట్ర నాయకులు శోభన్ బాబు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మాజీ ఎంపీపీ తంగెడ శాలిని మహేందర్, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, మాజీ వైస్ ఎంపీపీ తంగేడు నగేష్, రైల్వే బోర్డు సభ్యులు ఎల్తూరి స్వామి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, మాజీ మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మైపాల్ రెడ్డి, సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత, మండల ప్రధాన కార్యదర్శి జూపాక జడ్సన్, మండల యూత్ ఉపాధ్యక్షులు ఈర కమలాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు చెవుల తిరుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మదర్, జాగృతి మండల అధ్యక్షులు విక్రమ్ గౌడ్, ఒడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, మండల సీనియర్ నాయకులు దేవేందర్ రావు, అల్లకొండ రాజు, మొగిలి, వెంకటేష్ యాదవ్, ప్రేమ్ సాగర్ రావు, చదిరం నాగేశ్వర్, వీరస్వామి, కొమురవెల్లి బాబురావు, జంగం రాజు, వేముల సమ్మయ్య, దుగ్యాని సమ్మయ్య, ప్రసాద్, చెవుల కొమురయ్య, కమలాకర్ రావు, సాతూరి చంద్రమౌళి, సతీష్, శివాజీ, బాబు, వేముల శ్రీనివాస్, కోరే రాజకుమార్, వలి పాషా, డెంగు రమేష్, మొగిలి, అంబాల రాజుకుమార్, స్వామి రావు, మోహన్ రెడ్డి, రామ్ రెడ్డి, యూత్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, సాంబరాజు, నవీన్ రావు, కొంగ ప్రవీణ్, సతీష్, ఉట్కూరి కార్తీక్, మురళి, నవీన్, బొంకూరి కార్తీక్, రంజిత్ గౌడ్, అనిల్, భగవాన్ గౌడ్, సందెల నరేష్, అంచనగిరి స్వామి, మహిళ నాయకులు కృష్ణవేణి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

• ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.
• ఊకళ్ళు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టై బెల్ట్, టీ షర్ట్స్, షూస్ యూనిఫార్మ్ పంపిణీ






**రాయపర్తి, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమ వారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు షూస్, టై, బెల్ట్, టీ షర్ట్స్ లను పంపిణి చేసిన ఎస్.అర్.అర్.ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో 90 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎస్.అర్.అర్. ఫౌండేషన్ ఆధ్వర్యం లో షూస్, టై, బెల్ట్, టీ షర్ట్స్‌లను పంపిణీ చేసిన ఎస్.అర్.అర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎం.పీ.పీ జినుగు అనిమి రెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,పార్టీ ముఖ్య నాయకులు గారే నర్సయ్య, ఐత రామ్ చందర్, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, చిల్వేర్ సాయి గౌడ్, చందు రామ్, కోలా సంపత్, ఎల్లస్వామి, ఎండీ యూసఫ్, నేతవత్ శ్రీధరూ స్థానిక నాయకులు అయిన నాగపూరి రాంబాబు, కుందూరు యాదగిరి రెడ్డి, బొడ్డు రంగయ్య, సదా శ్రీనివాస్, పాము మనోహర్, వేల్పుల సుధాకర్, గౌని అఖిల్, నరేష్, దేవేందర్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 15న పాషన్న స్మారక స్థూపావిష్కరణ సభను జయప్రదం చేయండి





**బయ్యారం ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి :** ఏప్రిల్ 15న కొత్తపేటలో జరుగు ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధానకార్యదర్శి,టైల్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అమరుడు కామ్రేడ్ ఎస్కే.ముక్తార్ పాషన్న స్మారక స్తూపావిష్కరణకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపూరి వీరభద్రం,ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి. రాసుద్దిన్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా పరిధిలోని పూర్ణ, వెంకటేశ్వర, విజయలక్ష్మి, క్లాసిక్, వాసవి టైల్స్ ఫ్యాక్టరీలలో పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ కామ్రేడ్ పాషన్న నిజాయితీగా కార్మిక వర్గ పక్షపాతిగా కార్మికుల హక్కుల సాధనకు,సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం పోరాడారని అన్నారు. పెంకు పరిశ్రమ కార్మికులకు చట్టబద్ధ వేతనాలు,పిఎఫ్,పండుగ సెలవులు, గ్రాడ్యుటీ,బోనస్ సాధించి పెట్టారని అన్నారు.కామ్రేడ్ పాషన్న ది24.9.2020న అమరత్వం పొందారని అన్నారు.కామ్రేడ్ పాషన్న స్మారకార్థం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో కార్మికులు, ప్రజల సహకారాలతో 55 అడుగుల ఎత్తున స్మారక స్థూపాన్ని నిర్మించుకొని ఏప్రిల్ 15న ఆవిష్కరణ చేయడం జరుగుతుందని అన్నారు.

> తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏపూరి వీరభద్రం

పెంకు కార్మికుల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ పాషన్నకు ఘనంగా నివాళులు అర్పించేందుకు కార్మికులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా నాయకులు భూక్యా రాము,టైల్స్ కార్మికులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడాకారున్ని సన్మానించిన శ్రీనివాస్ రెడ్డి

ఆర్థిక సహాయం అందజేత



**రాయపర్తి, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం అంతర్జాతీయ క్రీడాకారుడు గాడిపెల్లి ప్రశాంత్‌ను సన్మానించిన ఎస్ .ఆర్ .ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో సోమవారం మొదటిఆసియా పారా త్రో బాల్ చాంపియన్షిప్ 8 దేశాలతో కంబోడియాలో జరిగినా త్రోబాల్ చాంపియన్షిప్‌లో ఇండియా బ్రాంజ్ మెడల్ సాధించి 3వ ప్లేస్ లో నిలిచింది. ఇండియన్ పారా త్రో బాల్ చాంపియన్షిప్ కి మైలారం గ్రామానికి చెందిన గాడిపల్లి ప్రశాంత్ ప్రాతినిధ్యం వహించడం జరిగింది. ఇండియా బ్రాంజ్ మెడల్ సాధించడంలో ప్రధాన పాత్ర పోషించి దేశం గర్వించే విధంగా రాణించడం జరిగింది. సోమవారం తన ఇంటికి వెళ్లి శాలువాతో సన్మానించి, ఆర్థిక సహాయం అందచేసిన ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్, ఎల్లస్వామి, గాడిపెల్లి రాములు, చిర్ర దర్గయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి నూతన భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, మేయర్





**హసన్ పర్తి, ఏప్రిల్–07(ప్రజాజ్యోతి) :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని చింతగట్టు క్యాంప్ సమీపంలో గల పద్మశాలి సంఘ భవానికి రూ.1 కోటి రూపాయల సాధారణ నిధులతో నిర్మించబోతున్న భవనానికి నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి – ప్రభాకర్ తో కలిసి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. తొలుత పద్మశాలి సంఘం పెద్దలు,సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు కి, మేయర్ కి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వరుణగంటి అరుణ కుమారి, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, నాయకులు దేవరకొండ అనిల్, శ్రీరామ్, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వంగర ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కొలంబో విద్యార్థి బృందం



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి :** వంగర ప్రభుత్వ ఆసుపత్రిని కొలంబో మెడికల్ కాలేజ్ మేడికోస్ సందర్శించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండలంలోని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం నాడు ఫాదర్ కొలంబొ మెడికల్ కాలేజ్ మెడికోస్ సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లోని అనేక గ్రామాలకు అందిస్తున్న ఆరోగ్య సేవలు, మందుల, ఇతర సదుపాయాలపై డాక్టర్ రెహమాన్, డాక్టర్ రూబీనా వైద్య విద్యార్థులకు వివరించారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన అన్ని విభాగాలను సందర్శించి వాటికి సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని వైద్య విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ టి.తరుణ్ రెడ్డి, డాక్టర్ నజియా, డాక్టర్ మధుసుధన్, డాక్టర్ కే.బాలు, డాక్టర్ గీతాంజలి, రెనా తదితరులు సందర్శించారు.

## దొరికిన ఫోన్ పోలీసులకు అప్పగింత

◆ నిజాయతీ చాటుకున్న దిశ రిపోర్టర్ చీర్లవంచ హరీశ్..



**ఎల్కతుర్తి, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెరకు చెందిన 'దిశ' పత్రిక రిపోర్టర్ చీర్లవంచ హరీశ్ నిజాయతీ చాటుకున్నాడు. దామెర నుంచి ఇందిరానగర్ వెళ్లే దారిలో రూ. 10 వేలు విలువ చేసే సెల్ ఫోన్‌ను గుర్తు తెలియని వ్యక్తి పోగొట్టుకున్నారు. ఆ సెల్‌ఫోన్‌ను గుర్తించిన హరీశ్ ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ కుమార్‌కు సోమవారం అందజేశారు. దొరికిన వస్తువులను ఎవరికీ చెప్పకుండా దాచుకునే ఈ రోజుల్లో.. సెల్‌ఫోన్‌ను పోలీసు స్టేషన్‌లో అప్పజెప్పి నిజాయతీ చాటుకున్న హరీశ్‌ను ఎస్సై అభినందించారు. ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి దామెరకు చెందిన;సాతూరి సైదయ్యగా గుర్తించి అతనికి ఎస్సై సెల్ఫోన్ అందజేశారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మెదలాలని ఈ సందర్భంగా ఎస్సై యువతకు సూచించారు.

## సన్న బియ్యపు లబ్దిదారుని ఇంట్లో భోజనం చేసిన కాంగ్రెస్ నాయకులు



**హసన్ పర్తి, ఏప్రిల్–07(ప్రజాజ్యోతి) :** శాసన సభ్యులు కేర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల సిద్దాపురం గ్రామంలో ఒక లబ్ధిదారుని ఇంట్లో సన్న బియ్యంతో భోజనం చేసిన హసన్ పర్తి మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు. రాష్ట్రంలోని ప్రతి నిరుపేద సన్నబియ్యంతో అన్నం తినాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీని నేపథ్యంలో ఒక లబ్దిదారుడి ఇంట్లో ఆ కుటుంబ సభ్యులతో కలిసి స్వయంగా సహపంక్తి భోజనం చేశారు. దొడ్డు బియ్యం పంపిణీ చేసినపుడు అసలు వాటిని తీసుకునేందుకే ఆసక్తి చూపే వాళ్లం కాదని, ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు,బూతు స్థాయి మరియు యూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభకు తరలిరండి

• తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ





**బయ్యారం, ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి :** తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఏప్రిల్ 17న ఇల్లందులో జరిగే ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభకు అధిక సంఖ్యలో ఆదివాసీలు పాల్గొని విజయవంతం చేయాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం సంబందిత కరపత్రాలను బయ్యారం మండలం లోని కంబాలపల్లి గ్రామంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే 30 తెగలకు న్యాయం జరుగాలంటే ఎస్టీ తెగల వర్గీకరణ జరిగితేనే ఆదివాసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ పరంగా అభివృద్ధి సాదిస్తారని లేనియెడల అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. బయ్యారం మండలంలో అన్ని గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభను విజయవంతం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శివ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, చీమల శివ కుమార్,చీమల గోపాల్, దుగారపు సురేష్, చీమల రాజు, తోలేం మురళి, తాటి స్వామీ, సూర్ణపాక వీరభద్రం, పొనక జనార్ధన్, ఈసం మాదవ రావు, కోరం రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల ఆరాధనతో.. గ్రామాలు సుభిక్షం

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి
## వెంపటి లో ఘనంగా ఎలమంచమ్మ జాతర

తుంగతుర్తి, ఏప్రిల్ 7,(ప్రజా జ్యోతి): గ్రామ దేవతల ఆరాధనతో గ్రామాలు సుభిక్షంగా ఉంటున్నాయని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో రెండు రోజుల నుంచి గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న యాదవుల ఆరాధ్య దైవమైన ఎల





మంచమ్మ పండుగకు గిరిధర్ రెడ్డి హాజరై ప్రత్యేక స్థానిక నాయకులతో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా పండుగలు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎలమంచమ్మ తల్లి బేరీలకు రూ.10000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.యాదవ మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బుట్టలలో బోనాలు తీసుకువచ్చి తల్లికి సమర్పించి కుటుంబ సమేతంగా ప్రతి ఒక్కరూ మొక్కలు చెల్లించుకున్నారు.అనంతరం సంప్రదాయ నృత్యాలు చేస్తున్న మహిళలు, యువకులతో కలిసి ఆడిపాడి సందడి చేశారు. ఈ వేడుకల్లో వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సగ్గం నరసయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, మాజీ సర్పంచ్ అబ్బ గాని పద్మ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పసుల అశోక్ యాదవ్, జెట్టి సోమయ్య, మాదర బోయిన రవి, నాలబాల సంతోష్,యాదవులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని ఎంపీడీవో కు వినతి

## జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నాంపల్లి,ఏప్రిల్,07(ప్రజా జ్యోతి): తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నాంపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేపట్టారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి ఆర్ వి శర్మ కు సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ జిపి కార్మికుల బకాయి వేతనాలు




వెంటనే చెల్లించాలని, కార్మికులకు ప్రమాదకరంగా ఉన్న 51 జీవో మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, అర్హులైన వాళ్లందరికీ ప్రమోషన్లు కల్పించాలన్నారు. ఫిక్స్డ్ వేతనం ఇచ్చి అందరికీ పర్మనెంట్ చేయాలని, కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఆయన తెలిపారు.

# చిన్నారుల అభ్యున్నతికి చెలిమి

## మానసిక వికాసం - విద్యార్థుల భవితవ్యం
## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా,జె.ప్రసన్న కుమారి

గరిడేపల్లి,ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి): పాఠశాలల్లో చెలిమి కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించి వారు బాగా చదువుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా,జె. ప్రసన్న కుమారి తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం



గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో మానసిక వికాసం - విద్యార్థుల భవితవ్యం అనే కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా డా,స్రవంతి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు వచ్చినప్పుడు మొదటగా టీచర్ వారిని అర్థం చేసుకోవాలన్నారు.మంచి వాతావరణం కల్పించి,విద్యను నేర్చుకునేలా ప్రోత్సహించాల్సి న అవసరం ఉందని పేర్కొన్నారు.అలాగే ప్రతి విద్యార్థి మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవాలని, విద్యార్థులతో మమేకమై వారిలో ఉన్న చిన్న చిన్న భయాలను పోగొట్టి ఒత్తిడి లేని జీవితాన్ని ఎలా కొనసాగించాలో సవివరంగా తెలియజేశారు.విద్యార్థులకు ఎదురైనా సమస్యలను ఎదుర్కొనీ పరీక్షలు ఎలా రాయలో తెలిపారు.పరీక్ష అంటే భయంతో కాకుండా ఇష్టంతో చదివితే భవిష్యత్ బాగుంటుందని ప్రసన్న కుమారి అన్నారు.ఈ కార్యక్రమంలో డా,కందుల శివకృష్ణ,విష్ణువర్ధన్, శైలజ,శాంతి ప్రియ,దామ్ల, మల్లికార్జున్ రెడ్డి,అనిల్, రమేష్,నాగుల్ మీరా, విద్యార్దులు,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శం సన్న బియ్యం పథకం

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
## పేదల ఆకలి తీర్చే పథకం సన్న బియ్యం పథకం
## అంబేద్కర్ కాలనీలో సన్నబియ్యం పథకం లబ్ధిదారులతో కలిసి సహ పంక్తి భోజనం
## కోదాడ మాజీ సర్పంచ్, డిసిసి ఉపాధ్యక్షులు పారా సీతయ్య

కోదాడ టౌన్ ,ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని డిసిసి ఉపాధ్యక్షులు కోదాడ మాజీ సర్పంచ్ పారా సీతయ్య అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని



అంబేద్కర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీ కి పేద బడుగు బలహీన వర్గాల అందరి పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ ఎన్నో పథకాలను తీసుకువచ్చి పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని తెలిపారు. రైతు భరోసా, బోనస్ పథకాలతోపాటు దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకం అమలు చేసి ఉచిత బస్సు, ఉచిత కరెంటు, సబ్సిడీ గ్యాస్ వంటి పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే



దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ యడవెల్లి బాల్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ తోట శ్రీను, హనుమంతరావు, కంపాటి శ్రీనివాస్, కాళిదాసు వెంకటరత్నం, పాలూరి సత్యనారాయణ, గుండెల సూర్యనారాయణ, కొవ్వూరి వెంకట్రావు, యాకోబు, కంబాల ప్రసాద్, కొమ్ము వెంకటేష్, సన్నీరు మురళి, చింతలపాటి శేఖర్, పొనుగోటి సైదులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ కార్యదర్శి గా ఎన్నికైన సామ రాజేందర్ రెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించిన,అడ్వకేట్ ఎలక్షన్ కమిషనర్ జిట్టా భాస్కర్ రెడ్డి

భువనగిరి,ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులోశుక్రవారం బార్ అసోసియేషన్




ఎన్నికలు నిర్వహించడం జరిగింది.బార్ అసోసియేషన్ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి,జిల్లా కోర్టు,గ్రంథాలయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రముఖ,న్యాయవాది సామ రాజేందర్ రెడ్డి,చేత సోమవారం ప్రమాణ స్వీకారం చేయించిన ఎలక్షన్ కమిషనర్ జిట్టా భాస్కర్ రెడ్డి,ఎలక్షన్ అసిస్టెంట్ కమిషనర్,జంగిటి శివ కిరణ్ ఈ సందర్భంగా ఎలక్షన్ కమిషనర్ గా వ్యవహరించిన అడ్వకేట్ జిట్టా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శి లు ఉపాధ్యక్షులు,మరియు వివిధ హెూదాలో ఎన్నికైన వారు,లాయర్లపై జరిగే, దాడులను ఖండించి ఎప్పటి కప్పుడు వారికి అండగా ఉండాలని,లాయర్లసమస్యలను చీఫ్ జస్టిస్ దృష్టికిమరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి అండగా,ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.అనంతరం శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే నూతనంగా ఎన్నికైన ప్రముఖ,న్యాయవాది సామ రాజేందర్ రెడ్డి,మాట్లా డుతూ నిరుపే దలైన కక్షిదారులకు తన వంతు న్యాయం,చేస్తానని అన్నారు. అలాగే న్యాయ వాదులకు పూర్తి సహకారం అందిస్తూ వారికి అండగా నిలబడ






తానని,హామీ ఇచ్చారు.అదే విధంగాలాయర్లపై జరిగే దాడులను తీవ్రంగా ఖండిస్తూ లాయర్లకు రక్షణ కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

# మట్టిలో మాణిక్యాలను వెలికి తీసిన “విపంచి”

## బండ రామారం వాసవి జీవన సాఫల్య, ఉగాది పురస్కారం

తుంగతుర్తి, ఏప్రిల్ 7,(ప్రజా జ్యోతి): భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో, విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వ వాసు నామ ఉగాది పురస్కారాలు -2025, 2022, 23, 24,



జీవన సాఫల్య పురస్కారాలను రవీంద్ర భారతి లోని ఆడిటోరియంలో నిర్వహించారు. విపంచి చైర్మన్ అనుముల శ్రీనివాస్ అధ్యక్షతన, ముఖ్యఅతిథిగా డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి స్పెషల్ గ్రేడ్ కలెక్టర్, ఇతర ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేశారు. వివిధ రంగాలలో పని చేసి గుర్తింపు లేకుండా గ్రామీణ ప్రాంతాలలో సేవలను అందిస్తున్న మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి అవార్డులను అందజేశారు. అందులో భాగంగా బండరామారం గ్రామవాసి గడ్డం సత్యనారాయణ స్వచ్ఛందంగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ విద్యార్థులకు చేస్తున్న కృషికి గాను “విపంచి ఫౌండేషన్” వారు సామాజిక, గ్రామీణ గ్రంథాలయ సేవకు రవీంద్ర భారతి లో డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా గడ్డం సత్యనారాయణ మాట్లాడుతూ.... ఎక్కడో మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో తాము చేస్తున్న సేవలను గుర్తించి అవార్డులు ఇవ్వడం ఎంతో సంతోషకరం అని అన్నారు. విపంచి ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుడు దరువు అంజన్న, సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలా చారి, వివిధ రంగాల అవార్డు గ్రహీతలు, నిర్వాహకులు విపంచి ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమ మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
## ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి, ఏప్రిల్ 7,(ప్రజా జ్యోతి): రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంతోపాటు వెలుగు పల్లి గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు.ధాన్యం కొనుగోలులో ఉమ్మడి జిల్లాలోనే నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలుపుతామని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల సంక్షేమం కోసం సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణని అన్నారు. ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా పేద ప్రజల కోసం సన్నబియ్యాన్ని అందించిన ప్రభుత్వాలు లేవని ఈ ఘనత ప్రజా పాలన కొనసాగిస్తున్న పేదల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు.యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని శుభ్రం చేసి,ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.ప్రభుత్వం సన్న ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తుందన్నారు.సన్న ధాన్యానికి ఇస్తున్న 500 బోనస్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతన్న ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారుల నమ్మి మోసపోవద్దని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర్నా పొందాలని సూచించారు.మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎండలు అధికంగా ఉంటున్న దృష్ట్యా ఐకెపి నిర్వాహకులు రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని తెలిపారు.ఐకేపీ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులను ఇబ్బందులకు గురి చేస్తే నిర్వాహకులపై చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి



డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తహసిల్దార్ దయానంద్, ఎంపీడీవో శేష్ కుమార్,ఏపీఎం కొమ్ము రాంబాబు, సొసైటీ వైస్ చైర్మన్ మొడెం శ్రీలత, కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య,మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, నల్లు రామచంద్రారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, కాకులారపు భిక్షం రెడ్డి,దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, పెద్దబోయిన అజయ్, ఉప్పుల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

గరిడేపల్లి,ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి): హెచ్ఎన్ఎస్ బ్రదర్స్ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండలం గారకుంటతండ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయటం



జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో ఉపాధి హామీ కూలీలు ఆరోగ్యంగా ఉండటం కోసమే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నావ న్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గుగులోతు నరేందర్ నాయక్,గ్రామఫీల్డ్ అసిస్టెంట్ బొబ్బ వెంకట్ రెడ్డి,కూలీలు వెంకట్రామ నాయక్,బాలు, నాగరాజు,జేత్రామ్, బచ్చలకూరి మైసలు, చంద్రావు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గుండు మైసమ్మ తల్లి గుడి శంకుస్థాపన

గరిడేపల్లి,ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి): కోరికలు తీర్చే కుల దైవం తాతల కాలం నాటి ఇలవేల్పు పెద్ద గుండు మైసమ్మ తల్లి గుడికి శంకుస్థాపన చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి



మండలం రాయినిగూడెం గ్రామంలో పెద్ద గుండు వారికి చెందిన మైసమ్మ తల్లి గుడి పునర్నిర్మాణానికి పురోహితులు రాయపోలు బాబులు శంకుస్థాపన చేయడం జరిగింది.గ్రామంలో పెద్ద గుండు వారు 80 కుటుంబాలు చందాలు వేసుకొని పది లక్షల రూపాయలతో నూతన గుడి నిర్మిస్తున్నామన్నారు.ఈ శంకుస్థాపనలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామాంజి గౌడ్,మాజీ సర్పంచ్ గురవమ్మ గురవయ్య యూత్ కాంగ్రెస్ నాయకుడు గుండు నరేష్, సైదులు,గుండు వారి కుటుంబాలు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి) చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన బుట్టి కృష్ణయ్య అనారోగ్యంతో ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అంతటి పారిజాత నరసింహ గౌడ్. అనంతరం ఎమ్మెల్యే వీరేశం ఆదేశానుసారం ఆ కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి ప్రగాఢ



సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ,పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య,టేకుల అంజిరెడ్డి,జనగాం సత్యనారాయణ,అంతటి రాజు, కాటం సత్తయ్య,గోలి శంకరయ్య, రూపని ఎల్లయ్య,ముడుపు యాదిరెడ్డి,దొండ యాదయ్య, వట్టిపల్లి మల్లేష్,దేశ బోయిన మల్లేష్ యాదవ్,మంకాల లింగస్వామి,నోముల రాము, అంశల శ్రవణ్ కుమార్,దేవి రెడ్డి లింగారెడ్డి,కూరాకుల సురేష్,గోలి మహేష్, చిరుగొని శ్రీశైలం,చెరుకు శ్రీకాంత్,గోలి సురేష్,వడ్డేపల్లి శివ ప్రసాద్,వెన్నపూసల శ్రీశైలం,గుర్రం అంజనేయులు,అరూరి శివ కుమార్, బైకానీ స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి:జిట్టా నగేష్

చిట్యాల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి) గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించి,వారి సమస్యలు



పరిష్కరించాలని సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటీయు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి,యం పి డి ఓ జయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జీవో నెంబర్ 51 ని సవరించి,మల్టీ పర్పస్ వర్కర్ విదానాన్ని రద్దు చేయాలని కోరారు.అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ లు కల్పించాలని తదితర అంశాలపై ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్ 19 తర్వాత సమ్మె చేయవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు యాదయ్య,గణేష్, ప్రేమలత,మేడి శంకరయ్య,రేణుక, రాములు,జోగు యాదయ్య,వసంత తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఉచిత అంబలి పంపిణీని ప్రారంభించిన కలెక్టర్



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, ఏప్రిల్ 07: తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీఓ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో నెలకొల్పిన ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం లాంచనంగా ప్రారంభించారు. చల్లని తాగునీటితో పాటు ఉచితంగా అంబలి పంపిణీకి చొరవ చూపడం అభినందనీయమని టీఎన్జీఓ సంఘాన్ని అభినందించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అని అన్నారు. కలెక్టరేట్ ఉద్యోగులతో పాటు వివిధ పనుల కోసం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయానికి వచ్చే వారికి ప్రస్తుత వేసవిలో అంబలి కేంద్రం ఎంతో ఉపశమనాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్, కార్యదర్శి శేఖర్, రాష్ట్ర నాయకుడు గైని గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఆర్మీ పారా గ్లైడింగ్ విన్యాసాలు

– పారామోటర్ ఎక్స్ పెడిషన్ యాత్రకు స్వాగతం పలికిన అదనపు కలెక్టర్





ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, ఏప్రిల్ 07 : జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం సాయంత్రం ఆర్మీ అధికారుల నేతృత్వంలో నిర్వహించిన పారా గ్లైడింగ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. 250వ ఏఓసీ కార్ప్స్ డే ను పురస్కరించుకుని సికింద్రాబాద్ ఆర్మీ కంటోన్మెంట్ ఆధ్వర్యంలో పారా మోటార్ ఎక్స్ పెడిషన్ -2025 పేరుతో యాత్రను చేపట్టారు. దేశ రాజధాని ఢిల్లీ నుండి ప్రారంభం అయిన ఈ యాత్ర ఆగ్రా, కాన్పూర్, ఝాన్సీ, సాగర్, జబల్పూర్, పుల్గాం ల మీదుగా సాగుతూ, సోమవారం సాయంత్రం నిజామాబాద్ నగరానికి చేరుకుంది. ఈ యాత్రకు జిల్లా యంత్రాంగం తరపున అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీ.జీ కళాశాల మైదానంలో సికింద్రాబాద్ ఆర్మీ కంటోన్మెంట్ లెఫ్టినెంట్ కల్నల్ అమృత్ నేతృత్వంలో నిర్వహించిన పారా గ్లైడింగ్ విన్యాసాలు అలరింపజేశాయి. ఎన్.సీ.సీ క్యాడెట్లకు, యువతీ యువకులకు పారా గ్లైడింగ్ పట్ల ప్రయోగాత్మకంగా అవగాహన కల్పిస్తూ, ఆసక్తిని పెంపొందింపజేశారు. ఈ యాత్రకు స్వాగతం పలికిన వారిలో డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, పోలీసు అధికారులు, ఎన్.సీ.సీ అధికారులు ఉన్నారు.

# రాజీ మార్గం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి!

– ద్వేషాలకుకు పోయి డబ్బులు వృదా చేసుకోవద్దు!





ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 07 రాజీ మార్గం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని, సులభంగా తక్కువ ఖర్చుతో న్యాయ సేవలు అందించడమే మా లక్ష్యమని బాన్సువాడ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి భార్గవి అన్నారు. సోమవారం బాన్సువాడ మున్సిపాలిటీ కార్యాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి, కోర్టు బయటే రాజీమార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడానికి కమిటీ ఏర్పాటు చేశామన్నారు ఈ కమిటీ సభ్యులు సహకరిస్తారన్నారు. ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రజలకు మెరుగైన న్యాయ సేవలు అందించడంతో పాటు, కోర్టులపై భారాన్ని కూడా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, సీఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను

# పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 7. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (73) ఫిర్యాదులు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో చందర్, ఆర్డీఓ వీణ, పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన నాయకుల ముందస్తు అరెస్టు

– కొత్త జీవనం రద్దు చేయాలి

– తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోతీరాం నాయక్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 7. గత ప్రభుత్వం గిరిజనుల కోసం 2020 -21 లో రిలీజ్ అయిన 219 కోట్లు, ట్రైక రుణాలను రద్దు చేయకుండా వెంటనే విడుదల చేయాలని కోరుతూ సోమవారం చేపట్టిన గిరిజన భవన్ ముట్టడి కార్యక్రమానికి ముందే ఎక్కడికక్కడ గిరిజన నాయకులను పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూతిరం నాయక్ అన్నారు.గిరిజన భవనం ముట్టడి కార్యక్రమనికి వెళ్లేందుకు సిద్ధమైన గిరిజన నాయకులు తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోతీరాం నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్ నాయక్ లను కామారెడ్డి పోలీసులు ముందస్తు అరెస్టు చేసి కామారెడ్డి దేవున్ పల్లి పోలీస్ స్టేషన్లలో ఉంచారు. ఈ సందర్భంగా మోతీరాం నాయక్ మాట్లాడుతూ 219 కోట్లు ట్రైకా రుణాలను వెంటనే విడుదల చేయాలన్నారు. 2020 - 21 సంవత్సరాల్లో దాదాపు జిల్లాలో 3 వేలకు పైన యువతి, యువకులను సెలక్షన్ చేయడం జరిగిందన్నారు. వారికి ప్రభుత్వం చెక్కులు కూడా పాస్ చేసిందనీ , గత ప్రభుత్వం బడ్జెట్ ఇవ్వకపోవడం వల్ల వాయిదా పడుకుంటూ వచ్చిందన్నారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం ఆ చెక్కులను రద్దు చేస్తూ కొత్త ఉత్తరువు ఇచ్చిందన్నారు. కొత్త వాళ్ళని సెలెక్ట్ చేయడం కోసం ప్రయత్నం జరుగుతుందనీ దానిని అడ్డుకునేందుకు సోమవారం గిరిజన సంఘము ఆధ్వర్యంలో గిరిజన భవన్ ముట్టడి ఉందాని అందుకనే సోమవారం ఉదయం నుండి గిరిజన నాయకులను ఎక్కడపడితే అక్కడ ఈ ప్రభుత్వం పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది దానిని మేధావులు, వివిధ సంఘాల నాయకులు అందరు ఖండించాలని కోరుతున్నాం అన్నారు.

# కల్తీ కల్లు తాగి పలువురు అస్వస్థత!



ప్రజా జ్యోతి బాన్సువాడ ఏప్రిల్ 07 కల్తీ కల్లు తాగి పలువురు అశ్వత్థకు గురైన ఘటన గురువారం చోటుచేసుకుంది. నస్రుల్లాబాద్ మండలం అంకోల్ తండా, , అంకోల్, దుర్కి బీర్కూరు మండలం దామరంచ గ్రామాలలో కల్తీ కల్లు తాగిన ..పలువురు వ్యక్తులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. స్థానికులు హుటాహుటిన బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో ముగ్గురు చికిత్స పొందుతున్నారు. బాధితుల మెడ వంకర్లు తిరిగిపోవడం నాలుక ముద్దు బారడం తో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాలుక తిమ్మిర్లు వచ్చి మాట్లాడలేకపోతున్నారని కొందరి పరిస్థితి విషమంగా ఉండడంతో నిజాంబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై ఎక్సైజ్ సి ఐ యాదగిరి గౌడ్ కు వివరణ కోరగా శాంపిల్స్ తీసుకున్నామని దీనిపై విచారణ చేస్తామని తెలిపారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

– పార్టీ కార్యకర్తలు భారీగా తరలిరావాలి – మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 7. వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ కార్యకర్తలు నాయకులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో సన్నాహక సభ ఏర్పాట్ల గురించి చర్చించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గము నుండి 3000 మంది కార్యకర్తలు తరలించాలని నిర్ణయించారు. పార్టీ నిర్ణయించిన సంఖ్యకు తక్కువ కాకుండా ఎక్కువగా తరలించాలని సూచించారు. పార్టీ రజతోత్సవ సభను పురస్కరించుకొని 27న గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించి సభకు బయలుదేరాలన్నారు. పండగ వాతావరణం లో పార్టీ సభను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. 1500 ఎకరాల్లో చారిత్రాత్మకంగా నిర్వహిస్తున్న సభ ను విజయవంతం చేయడానికి నియోజకవర్గంలోని ప్రధాన చౌరస్తాల్లో వాల్ పెయింటింగ్ .పార్టీ నినాదాలను వ్రాయించడం జరుగుతుంది అన్నారు. ఇప్పటినుండి ప్రజలను చైతన్యవంతులను చేయడానికి సభకు తరలిరావడానికి ఇంటింటి ప్రచారం నిర్వహించాలని నాయకులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, మాజీ జెడ్పిటిసిలు మినుకురి రామ్ రెడ్డి, గంగ్ర మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీలు బాలమణి, పిప్పిరి ఆంజనేయులు, పార్టీ అధికార ప్రతినిధులు బలవంత రావు, గైని శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు జూకంటి మోహన్ రెడ్డి, ప్రభాకర్ యాదవ్,, ప్రభాకర్ రెడ్డి, భానుతోపాటు ఆయా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రథోత్సవ వేడుకలకు మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం

– మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



రామారెడ్డి ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల భాగంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో పోస్టర్ను ఆవిష్కరించి, రథోత్సవ వేడుకలకు ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల మాజీ ఎంపీపీ దశరత్ రెడ్డి, టెంపుల్ డైరెక్టర్ కడెం శ్రీకాంత్, ఆలయ మాజీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్,సెక్రెటరీ కుశనోళ్ళ రమేష్,బిఆర్ఎస్ మాజీ కార్యదర్శి పైపాల్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాసర్ల స్వామి,మధుసూదన్ రెడ్డి, ధరణి ప్రవీణ్ కుమార్ పాల్గొనడం జరిగినది.

# జహీరాబాద్ ఎంపీని కలిసిన బాన్సువాడ నాయకులు



ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 07 జహిరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ ను సోమవారం తన నివాసంలో బాన్సువాడ నియోజకవర్గ నాయకులు కలిశారు. పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. తన దృష్టికి తీసుకువచ్చిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మసాని శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కోఆర్డినేటర్ జరపుల అంబర్ సింగ్, జనార్ధన్ రెడ్డి, మన్నె బలరాం, బొప్పని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

# ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 7. ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు విని యోగించుకోవాలని కోరారు.రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలనిహాఅన్నారు.సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించిందన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బం దులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యే క దృష్టి సారించాలన్నారు. రైతులకు గన్ని సంచుల కొ రత, ఇతరత్రా సమస్యలు లేకుండా ప్రభుత్వం చూస్తుంది అన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలను రైతుల ప్రయోనం కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## రాజంపేటలో కమ్యూనిటీ

# మీడియేషన్ వాలంటీర్ల కార్యాలయం ప్రారంభం



రాజంపేట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో చిన్నచిన్న వివాదాలకు పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగాల్సిన అవసరం లేకుండా, సామరస్యపూరితంగా పరిష్కార మార్గాలు చూపేందుకు కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్ల కార్యాలయాలు ప్రారంభమవుతున్నాయి. సోమవారం నాడు కామారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ సహకారంతో రాజంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్ల కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయాన్ని ఎండీఓ రఘురామ్, రాజంపేట ఎస్ఐ పుష్పరాజ్ ,సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామస్థాయిలో చోటుచేసుకునే చిన్నచిన్న సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్, కోర్టు మెట్లు ఎక్కాల్సిన అవసరం లేకుండా ఇక్కడే పరిష్కారం పొందేలా ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కమ్యూనిటీ మీడియేషన్ కేంద్రం రాజంపేటలో ప్రారంభం కావడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ఈ చర్యలకు సహకరించిన జిల్లా న్యాయసేవాధికార సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అశోక్ కుమార్, కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు వీ. సిద్దిరాములు, ధరావత్ శంకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది, జిల్లా న్యాయసేవా సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 70 ఫిర్యాదులు



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, ఏప్రిల్ 07 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 70 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన గాయిత్రికి సత్కారం



కామారెడ్డి రూరల్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 07 కామారెడ్డి జిల్లా కేంద్రం పరిధిలోని దేవునిపల్లి గ్రామానికి చెందిన కుమారి కొండపల్లి గాయత్రి గ్రూప్ వన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించింది. ఆదివారం మాజీ సర్పంచ్ నీట్టు వెంకట్రావు ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సత్కరించారు. తమ గ్రామానికి చెందిన యువతి సాధారణ కుటుంబానికి చెందిన గాయత్రి గ్రూప్ వన్ ఉద్యోగానికి ఎంపికైన సందర్భంగా మంగలి గౌరీ మకర మహాలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ డైరెక్టర్



కామారెడ్డి రూరల్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 07 కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ డైరెక్టర్ సుదర్శన్ రావు, డీసీఓ రామ్మోహన్, క్లస్టర్ ఆఫీసర్ షేక్ చాంద్, ఏఈఓ దేవేంద్ర, మోహన్ రావు. ఈ సందర్భంగా సుదర్శన్ రావు మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేద్రంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అలాగే త్రాగు నీరు సదుపాయాలు ఏర్పాటు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భార్య పుట్టింటికి వెళ్లిందని భర్త ఆత్మహత్య

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 07 కామారెడ్డి పట్టణంలోని ఇందిరానగర్ కు చెందిన బోదాసు రాజు (35) ఆదివారం రాత్రి



ఇంట్లో ఊరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు సీఐ చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం సీఐ మాట్లాడుతూ తన భార్యతో గొడవ కారణంగా రాజు మద్యానికి బానిసయ్యాడని భార్య లక్ష్మి కొంత కాలంగా తల్లిగారింట్లో ఉంటోంది. దీంతో మనస్తాపానికి గురైన రాజు ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతుడి అన్న యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన పోచారం




ప్రజా జ్యోతి ఆర్ సి,బాన్సువాడ ఏప్రిల్ 07 పట్టణంలోని తాడ్కోల్ చౌరస్తాలో నాగులగామ గిర్మయ్య జ్ఞాపకార్థం నాగులగామ వెంకన్న గుప్తా ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రతి సంవత్సరం మాదిరిగా ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, పిట్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

జగదేవపూర్:ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)
ఐకెపి ఆధ్వర్యంలో జగదేవపూర్ మండలం చాట్లపల్లి, మునిగడప గ్రామాలలో సోమవారం ఏ యం సి చైర్మన్ నరేందర్ రెడ్డి, ఏపియం కిరణ్ కుమార్, ఏవో వసంత రావు ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వడ్ల



కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ గ్రేడ్ వడ్లకు 2320 రూపాయలు, కామన్ గ్రేడ్ వడ్లకు 2300 రూపాయలు ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. మరియు ప్రతి వడ్ల కొనుగోలు కేంద్రంలో సన్న కారు వడ్ల కొనుగోలు కూడా ఉన్నదని, సన్న వడ్లకు అదనంగా బోనస్ రూ. 500 రూపాయలను ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, చాట్లపల్లి మాజీ సర్పంచ్ నరేష్ , మునిగడప మాజీ సర్పంచ్ బాలక్ష్మి ఐలయ్య, గ్రామ స్థాయి నాయకులు, ఏఈఓ లు కృష్ణమూర్తి, పంచాయతీ సెక్రటరీ సాయిబాబా, రైతులు, హమాలీ లు, సీసీలు దేవరాజ్, బాబు, రవి, రమేష్ రెడ్డి, అనురాధ, అంజమ్మ, చంద్రకళ, గ్రామ సమాఖ్యల అధ్యక్షురాలు కార్యదర్శి రేణుక, కళ్యాణి, నర్సమ్మ, వివోఏ సుదర్శన్, వసంత పాల్గొన్నారు.

# ఏఐతో విద్యాబోధన సులభం

**- మాస్టర్ మైండ్ పాఠశాల కరస్పాండెంట్ రఘువేందర్ రెడ్డి**

జగదేవపూర్:ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో విద్యార్థులకు బోధన చేయడం ద్వారా పాఠ్యాంశాలు సులభతరంగా అర్ధమవుతాయని మాస్టర్ మైండ్ పాఠశాల కరస్పాండెంట్ పట్టోళ్ల రాఘవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్ ప్రైవేట్ పాఠశాలలో ఎడోస్ సాఫ్ట్



వేర్ నిపుణునితో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బోధన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులకు ఏఐ ద్వారా వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో మొట్టమొదటగా ఐఐటి, నీట్, జేఈఈ తరగతులను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.ఏఐ ద్వారా తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించడానికి వీలుంటుందని పేర్కొన్నారు.విద్యావ్యవస్థలో వస్తున్నటువంటి మార్పులను గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎప్పటికప్పుడు అందించి నాణ్యమైన విద్యాబోధనను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ బుద్ధ నాగరాజు, పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# సుజలనిధి, కళావేదికలను ప్రారంభించిన ఎమ్మెల్యే హరీశ్ రావు

నంగునూరు (ప్రజా జ్యోతి )
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట చింతల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మించిన సుజలనిధి, కళావేదికలను మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఏకశిలా ఫ్యాబ్రికేటర్స్ రాళ్ళబండి వెంకట రమణ చారి స్వంత ఖర్చులతో వీటిని నిర్మించారు.ఈ సందర్భంగా సీతారాముల స్వామి దేవాలయంలో హరీశ్ రావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ వెంకట రమణ చారి ఎమ్మెల్యే హరీష్ రావును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అంతకుముందు రాళ్ళబండి వెంకట రమణ చారి ఆధ్వర్యంలో సీతా రాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నులారా తిలకించారు. కళ్యాణం అనంతరం ఆలయ సన్నిధిలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం నర్మెట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, కూతురు రాజిరెడ్డి, నాయకులు శనిగరం బాబు నాయిని రవీందర్ రెడ్డి నార్లపురం శ్రీనివాస్ నారాయణ, పాల్గొన్నారు.





# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

**- ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి**

జగదేవపూర్:ఏప్రిల్07(ప్రజాజ్యోతి)
రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, పేదల సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ



లక్ష్యమని ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం తిగుల్ నర్సాపూర్, అంతాయిగూడ, జంగంరెడ్డిపల్లి గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేద ప్రజల సంక్షేమమని సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగా పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఏడాదన్నర కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పేద ప్రజలు కడుపునిండా తినాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజల్లో వస్తున్న ఆదరణ తట్టుకోలేక ప్రతిపక్షాలు అబద్దాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించడం కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ కింద ఎంపిక చేసి ఆ గ్రామంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిర ఇళ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనికే దక్కిందన్నారు. అలాగే ప్రతి గ్రామంలో అందిస్తామని తెలిపారు. నిరుపేదలకు ఆత్మీయ భరోసా, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా స్వయం ఉపాధి రుణాలు అందించడం జరుగుతుందన్నారు. మహనీయుల చరిత్రను గొప్పతనానికి ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు మహేందర్ రెడ్డి, కరుణాకర్, రజిత, మహేందర్ రెడ్డి, మహేష్ యాదవ్, రాజు, కొండయ్య, రమేష్, భాస్కర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం

**షెడ్యూల్ కులాల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు మహంకాళి**

సిద్దిపేట ( ప్రజా జ్యోతి )
షెడ్యూల్డ్ కులాలలోని విద్యార్థిని విద్యార్థులను




ఉన్నత చదువులు చదివేల లా ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా షెడ్యూల్ క్యాస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ పనిచేస్తుందని సొసైటీ అధ్యక్షుడు మహంకాళి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సొసైటీ సభ్యులు పొన్నమల్ల రాములు తో కలిసి మాట్లాడారు. షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థిని విద్యార్థులైన పదవ తరగతి ఇంటర్ డిగ్రీ పీజీ ఆపై తరగతులు చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సొసైటీ ఆధ్వర్యంలో ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. అందులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఈ పురస్కారాలు అందిస్తామని, ప్రతి విద్యార్థికి నగదు, ప్రశంసా పత్రం విద్యార్థులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అన్ని వర్గాల షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థులు ఏప్రిల్ 10వ తేదీలోపు సొసైటీ సభ్యులను సంప్రదించాలని లేదా 9440494886, 9866362177, 9553681116. నంబర్లకు వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్లు పంపాలని సూచించారు. మంత్రి హరీష్ రావు సహకారంతో సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని అప్పుడు చేకూర్చిన నగదును ఫిక్స్ డిపాజిట్ చేసి దానిపై వచ్చిన వడ్డీతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. ఈ మీడియా సమావేశంలో సొసైటీ సభ్యులు గ్యాదరి రామస్వామి, సత్యకృష్ణ, పిట్టల సత్యనారాయణ, చంద్రం పాల్గొన్నారుజి

# కాంగ్రెస్ నాయకుల నిరసన

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)
పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్'ను అవమానపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం మండల పరిధిలోని సుజాల్పూర్,తిరుమలాపూర్



గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టారు.జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.గాంధీ,అంబేద్కర్ చిత్రపటాలను పట్టుకుని పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిందని,రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందన్నారు.అధికారంలోకి వచ్చిన నాటి నుండి చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని గుర్తు చేశారు.కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపీపీ లలిత నర్సింగ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్,నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, మాజీ ఎంపీటీసీ మేఘమాల,%ఊరాజూ% చైర్మెన్ రాజు యాదవ్, తుజల్ పూర్ గ్రామ అధ్యక్షులు కలాలి అనిల్ గౌడ్, లక్ష్మీనారాయణ, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్,మోహన్ దాస్ గౌడ్, ఆంజనేయులు, సుధీర్ కుమార్ గౌడ్, ఆకుల నర్సింలు, క్రిష్ణ గౌడ్,సంజీవ, నగేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు..

# సన్న బియ్యం పథకం నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

కొల్చారం (ప్రజాజ్యోతి) 07 ఏప్రిల్,
రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రవేశ పెట్టడం శుభపరిణామం జిల్లా



కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కొల్చారం మండలం రాంపూర్ లో సన్నబియ్యం లబ్ధిదారు దుర్గ రాజు గృహంలో కుటుంబం సభ్యుల తో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ సోమవారం జిల్లా కలెక్టర్ సన్న బియ్యం ద్వారా లబ్ది పొందిన కుటుంబాలకు ఈ పథకం ప్రయోజనాలు తెలుసుకోవడానికి క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా కొల్చారం మండలం రాంపూర్ లో విస్తృతంగా పర్యటించి సన్న బియ్యం పథకం లబ్ధిదారులతో స్వయంగా కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం సన్నబియ్యం లబ్ధిదారు దుర్గ రాజు గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. భోజన సమయంలో కుటుంబంతో ఆత్మీయంగా మమేకమై వారి కుటుంబ పరిస్థితులు, జీవన విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దుర్గరాజు కుటుంబ సభ్యులు సన్న బియ్యం పథకం మా కుటుంబానికి ఎంతో.మేలు చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం అన్నంతో కడుపునిండా అన్నం తింటున్నామని, ఎంతో మంది నిరుపేదలకు ఈ పథకం ఉపయోగ పడుతుందని తెలిపారు. మానవతా దృక్పథంతో నడిపిస్తున్న గొప్ప పథకం" అని రాష్ట్ర ప్రభుత్వానికి వారు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 520 రేషన్ షాపులకు గాను 07 లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జిల్లాలో సమర్ధవంతంగా అమలవుతుందని తెలిపారు సన్న బియ్యం సరఫరా చేయడం వల్ల రుచికరమైన భోజనం చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల సన్న బియ్యం పంపిణీ పై ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం రేషన్ షాపుల ద్వారా తీసుకుని దొడ్డు బియ్యం క్వాలిటీ బాగోలేక రీసైకిలింగ్ చేయడం, వేరే వారికి అమ్మడం జరిగేదని తెలిపారు ఇప్పుడు ఆ పరిస్థితి లేదని రాష్ట్ర ప్రభుత్వం వీటన్నిటికీ చెక్ పెడుతూ సన్న బియ్యం కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు క్షేత్రస్థాయిలో సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధిదారుల స్పందన తెలుసుకోవడానికి కుల్చారం మండలం రాంపూర్ గ్రామ సందర్శించడానికి రావడం జరిగిందని కలెక్టర్ వివరించారు.



సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి ఒక్కరూ రుచికరమైన భోజనం చేస్తున్నామని అధిక డబ్బులు వెచ్చించి బియ్యాన్ని బయట కొనుగోలు చేయకుండా ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని లబ్ధిదారు స్వయంగా కలెక్టర్కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, తహసీల్దార్ గఫార్ మియా, ఎంపీడీఓ రఫిక్ ఉన్నిసా , ఎంపీవో కృష్ణ వేణి,డీలర్ దిలీఫ్, నాయకులు నెల్లిరాజు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపిన పిఆర్టియు మెదక్ జిల్లా శాఖ

మెదక్ (ప్రజాజ్యోతి) ఉపాధ్యాయ ఏమ్మెల్సీ గా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం శాసన మండలి ఆవరణలో సోమవారం నాడు ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి ని పి ఆర్ టి యు మెదక్ జిల్లా శాఖ అధ్యక్షులు సుంకరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి సామ్య నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యల్ .మల్లారెడ్డి , మాజీ అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షిరిగే చంద్రశేఖర్ , ఇమ్మడి సంతోష్ కుమార్ ,నరేందర్ రెడ్డి,. జనార్ధన్ , శివ కుమార్, సత్యం, హరిబాబు ,తాళ్ల శ్రీనివాస్ బిమ్లా కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలియజేశారు.



# ఆలయ పునర్నిర్మాణానికి రూ.10వేల విరాళం అందజేత

జగదేవపూర్:ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)
మండలంలోని మునిగడపలో దుర్గమ్మ ఆలయ పునర్నిర్మాణానికి సోమవారం బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మామిండ్ల



శ్రీశైలం యాదవ్ రూ.10వేల విరాళం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ.. గ్రామంలో దుర్గమ్మ దేవాలయం శిథిలావస్థకు చేరడంతో ఆలయ పునర్నిర్మాణానికి తనవంతు సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రసాద్, నర్ర స్వామి, అయిలయ్య గౌడ్, నర్ర శ్రీను, పసుల కిషన్, సత్తయ్య తదితరులు ఉన్నారు.

# ఆలయ పునర్నిర్మాణానికి రూ.10వేల విరాళం అందజేత

జగదేవపూర్:ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)
మండలంలోని మునిగడపలో దుర్గమ్మ ఆలయ పునర్నిర్మాణానికి సోమవారం బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మామిండ్ల



శ్రీశైలం యాదవ్ రూ.10వేల విరాళం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ.. గ్రామంలో దుర్గమ్మ దేవాలయం శిథిలావస్థకు చేరడంతో ఆలయ పునర్నిర్మాణానికి తనవంతు సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రసాద్, నర్ర స్వామి, అయిలయ్య గౌడ్, నర్ర శ్రీను, పసుల కిషన్, సత్తయ్య తదితరులు ఉన్నారు.

# వాహన ఆగడాలకు అడ్డాగా.. ఆర్టీసీ

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)
పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వాహనాల పార్కింగ్'కు అడ్డాగా మారింది.దీంతో ఆర్టీసీ ప్రాంగణంలోకి బస్సులు



రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది.బస్టాండ్ వెలుపలికి వెళ్లి దారికి అడ్డుగా వాహనాలు నిలపడంతో పాదచారులు ప్రాంగణంలోకి వెళ్లేందుకు వీలు లేక పాట్లు పడుతున్నారు.నిత్యం ప్రయాణం చేసే ప్రయాణికులు,కొన్ని రోజులుగా ఈ తంతు జరుగుతున్న పాలకులు,అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు మండిపడ్డారు.ప్రైవేట్ వాహనాలను లోపలికి అనుమతించకుండా చూడాలని ఉన్నతాధికారులను కోరారు.

# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**ప్రజావాణిలో 95 దరఖాస్తుల స్వీకరణ**

అధికారులను ఆదేశించిన. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి )
సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద పలు సమస్యలపై అందించిన దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అనే దృష్టితో ప్రతీ దరఖాస్తుదారులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో అధికారులు విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రజావాణి



కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు నిర్దిష్ట సమయంలో స్పందించాలని సూచించారు. ప్రజలు అధికారులను నేరుగా కలిసే వేదిక ప్రజావాణి అని పేర్కొంటూ, ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగ జీవితానికి ఆశీర్వాదం అని కలెక్టర్ స్పష్టం చేశారు.
ధరణి సమస్యలు - 09,
భూ సమస్యలు-38, పింఛన్ కొరకు-05,
ఇతర సమస్యలు- 43 మొత్తం-95 దరఖాస్తు స్వీకరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ భుజంగరావు, ఏవో యూనస్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని

**ధ్వంసం చేయడం అంటే యావత్ దళితులను అవమానించినట్లే.**

**ఎమ్మార్పీఎస్, ఎం.జె.ఎఫ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపెల్లి లక్ష్మణ్**

కోరుట్ల ఏప్రిల్ 07 ప్రజాజ్యోతి ప్రతినిధి

రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ధ్వంసం చేయడమంటే యావత్ భారతదేశ దళితులను అవమానించినట్లే నని ఎం. జె. ఎఫ్. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చెట్టుపెల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రూరల్ మండలంలోని మోరపెల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ లేనప్పుడు దళితులకు ఎలా రక్షణ కల్పిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ విగ్రహాలను, దళితులను రక్షించడంలో పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. తక్షణమే విచారణ చేసి దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని లేని యెడల పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు..

## అంబేద్కర్ చూపుడు వేలు నిర్వీర్యం చేసినంత మాత్రాన.మార్గం మర్వం ఖబడ్దార్

**- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ డిమాండ్**

కోరుట్ల ఏప్రిల్ 07 ప్రజాజ్యోతి ప్రతినిధి

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం చూపుడు వేలును ద్వంసం చేసిన వ్యక్తులను కటినంగా శిక్షించాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర



అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం కోరుట్లలో పాత్రికేయులతో పేట భాస్కర్ మాట్లాడుతూ జగిత్యాల మండలం మోరపల్లి గ్రామంలో మహానీయుడు అంబేద్కర్ విగ్రహన్ని ద్వంసం చేసిన దుండగులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని పేట భాస్కర్ కోరారు. ఈకార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సజ్జు, మోర్తాడ్ లక్ష్మీ నారాయణ నాయకులు షాహిద్ మహ్మద్ షేక్, గాలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

**ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి**

కొడిమ్యాల,ఏప్రిల్ 07,(ప్రజాజ్యోతి):
రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత ప్రజలందరిపై ఉందని మల్యాల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డిఅన్నారు.ఏఐసిసి పిలుపు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని సోమవారం




మండలంలోని సూరంపేట గ్రామంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 75 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత ప్రజలందరికిపైన ఉందని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ విలువను ప్రజల్లోకి మరింత తీసుకుపోవడం కోసం జైబాపు,జైభీమ్,జైసంవిధాన్ కార్యక్రమం ప్రవేశపెట్టిందని తెలిపారు.రాజ్యాంగ పరిరక్షణ యాత్ర మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరీ నారాయణ గౌడ్,ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు,కాంగ్రెస్ నాయకులు గుడి మల్లిఖార్జున్ రెడ్డి,కడారి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ విద్యలాంటి కరాటే ను నేర్చుకోవాలి

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 7,ప్రజా జ్యోతి:
జె.కె.ఎ. ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ బండలింగాపుర్ కరాటే శిక్షకులు నవీన్ మాస్టర్ అధ్వర్యంలో సోమవారం మూడవ బెల్ట్ పరీక్షా కార్యక్రమం జిల్లా ప్రధాన శిక్షకులు, పరీక్షా నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ పర్యవేక్షణలో మండలంలోని బండలింగాపుర్ గడి ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో విద్యార్థులందరూ ఉత్తమ ప్రతిభ కనబరిచినారని . ఇలాంటి యుద్ధ విద్యలాంటి కరాటే విద్యలు విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరిక మానసిక వికాసానికి ఉపయోగ పడుతుందనీ, విద్యార్థులు, యువత ఆసక్తితో ఈ విద్యను నేర్చుకోవాలని కరాటే మాస్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకూ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే శిక్షకులు నవీన్, కరాటే విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోరుట్ల ఏప్రిల్ 07 ప్రజాజ్యోతి ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి కోరుట్ల పట్టణ శాఖ



ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేసి మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ వ్యవస్థాపనకు పునాదులు వేసిన డాక్టర్ శ్యామ ప్రకాష్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ, అటల్ బీహారీ వాజపేయి, ఎల్ కే అద్వానీల కష్ట ఫలితంగానే ఇప్పుడు పార్టీ ఇంత బలోపేతంగా తయారయిందని అన్నారు. ప్రతి కార్యకర్త కూడా రాబోయే స్థానిక ఎన్నికలలో రాగద్వేషాలు లేకుండా పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేసి ప్రతి గ్రామంలో సచివాలయంపై బిజెపి జెండా ఎగిరేలా, ప్రతి పట్టణంలో మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగురవేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పిటిసి మొదలగు అన్ని ఎన్నికలల్లో పదవులు బిజెపి కైవసం అయ్యేలా ప్రతి కార్యకర్త తమ బాధ్యతగా అంకితభావంతో పనిచేయాలని కోరారు. తదనంతరం స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్థానిక శ్రీ సీతారామ స్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో చాయ్ పె చర్చ నిర్వహించి పట్టణ కార్యకర్తల నాయకులతో పార్టీ భవిష్యత్తు కార్యచరణపై అభిప్రాయ సేకరణలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, బిజెపి నియోజకవర్గ నాయకులు డాక్టర్ వెంకట్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఇట్యల నవీన్, చెట్లపెల్లి సాగర్, జిల్లా నాయకులు సుదవేణి మహేష్, ఇందూరు తిరుమల వాసు, కస్తూరి లక్ష్మీనారాయణ, పట్టణ మాజీ అధ్యక్షులు సిరిమల్ల ధనంజయ్, రాచమడుగు శ్రీనివాసరావు, జక్కుల జగదీశ్వర్, మాజీ కౌన్సిలర్లు పెండెం గణేష్, మాడవేనీ నరేష్, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, కంఠం ఉదయ్, ఒల్లోజి నాగేష్, ఏళ్లాల నారాయణ రెడ్డి, కలాల సాయిచంద్, పోతుగంటి శ్రీనివాస్, బెక్కం అశోక్, సాడిగా మహేష్, అక్కినపల్లి వెంకటరమణ, రాధారపు సత్యనారాయణ, మిట్టపల్లి రవీందర్, పట్టణ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత 'మెగా హెల్త్ క్యాంప్' కు విశేష స్పందన

కోరుట్ల ఏప్రిల్ 07 ప్రజాజ్యోతి ప్రతినిధి

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కోరుట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్



(ఐఎంఏ), కోరుట్ల మెట్ పల్లి ఆబ్ స్టెట్రిషియన్ అండ్ గైనకాలజిస్ట్ సొసైటీ (కెఎంఓజిఎస్) అండ్ జమాతె ఇస్లామి హింద్, వుమెన్స్ వింగ్ కోరుట్ల సంయుక్త ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని కింగ్స్ గార్డెన్ లో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కు విశేషంగా స్పందన లభించింది.(కెఎంఓజిఎస్) అధ్యక్షురాలు డాక్టర్ స్వీతీ అనూప్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో సుమారు 1200 మంది ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ




మెగా హెల్త్ కాంప్ లో 200 మందికి రొమ్ము కాన్సర్ స్క్రీనింగ్, 100 మందికి గర్భాశయ ముఖద్వార కాన్సర్ స్క్రీనింగ్, 200 మందికి బోన్ డెన్సిటి టెస్ట్, మిగతా వారికి ఇసిజి, హెచ్ బి, షుగర్ టెస్ట్, హిమోగ్రగ్రావ్ తదితర పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో ఎముకల వైద్య నిపుణులు, పిల్లల వైద్యులు, కంటి వైద్యులు, దంత వైద్యులు, గైనకాలజిస్టులు, జనరల్ ఫిజిషియన్, సర్జన్లు, ఎముకల వైద్య నిపుణులు పాల్గొన్నట్లు (కెఎంఓజిఎస్) అధ్యక్షురాలు డాక్టర్ స్వీతీ అనూప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డా.అనూప్ రావు, కోరుట్ల ఐఎంఏ అధ్యక్షుడు డా.రేగొండ రాజేష్, డా.పసునూరి మనోజ్ కుమార్, డా.జోత్స్న, డా.శ్రుతి, డా.జగదీష్, డా.అనురాధ జగదీష్, డా.దీప్తి, డా.అనురాధ వేణుగోపాల్, డా.మధుశ్రీ, డా.వోడ్నాల నరేష్, డా.ఇంద్రనీల్, డా.గీత ఇంద్రనీల్, డా.అమరాగ్, డా.రమేష్, డా.మహదేవ్, డా.అన్వేష్, డా.సోమేష్ తదితర వైద్యులు, జమాతె ఇస్లామి హింద్ వుమెన్స్ వింగ్ సభ్యులు, స్థానిక కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

సుల్తానాబాద్ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)
పేద, మధ్యతరగతి ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడం కోసమే సీఎం రేవంత్ రెడ్డి గారు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీకి



శ్రీకారం చుట్టాడని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం అల్లిపూర్, రేగడి మద్దికుంట గ్రామాల్లోని రేషన్ షాపుల్లో సోమవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, నాడు దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అధికారంలోకి వచ్చినప్పుడు రూ.2కే కిలో బియ్యాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చి చరిత్రలో నిలిచిపోయారని, ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యాన్ని అందిస్తూ మరో చరిత్ర సృష్టించారని అన్నారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం అని కొనియాడారు. సన్న బియ్యం వల్ల రాష్ట్రంలో ప్రభుత్వానికి అదనంగా 3 వేల కోట్ల రూపాయల భారం పడినప్పటికీ పేదల సంక్షేమం కోసం కట్టుబడి ప్రభుత్వం భరిస్తోందన్నారు. ప్రజా పాలన లో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా త్వరలోనే అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులను అందించనున్నట్టు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని పేర్కొన్నారు. అప్పుల ఊబి నుండి మెల్లమెల్లగా బయటపడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, కొత్త పింఛన్లు ఇవ్వకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను దగా చేసిందని అన్నారు. సన్న వడ్ల పంటలను ప్రోత్సహించేందుకు క్వింటాలకు రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోనే పెద్దపల్లి నియోజకవర్గంలో అత్యధికంగా సన్న వడ్లను పండిస్తున్నారని తెలిపారు. దశలవారీగా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతామని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు మంజూరు ఇస్తామన్నారు.ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు, రూ. 500 కే గ్యాస్, సన్న బియ్యం పంపిణీ, రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల వంటి స్కీములను అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, ఎంపీడీవో, మండల, గ్రామ కమిటీ కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో గడ్డం నర్సయ్య

కోనరావుపేట: ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి
చారిత్రాత్మక నిర్ణయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని రాజ్యాంగ పరిరక్షణ మండల కోఆర్డినేటర్ గడ్డం




నర్సయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు మండలంలోని నిమ్మ పెల్లి గ్రామంలో జై బాప్పు జై భీమ్. జై సంవిధాన్ కార్యక్రమంలో బాగంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ మాట్లాడుతు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికై 100సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం ఆయన చేసిన పోరాటాలను ప్రజలకు వివరిస్తూ, బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రజలకు పిలుపునిస్తూ పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం, సీఎం రేవంత్రెడ్డి రెండు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. కులగణన నిర్వహించి బీసీలకు 42 శాతం కేటాయించి అసెంబ్లీలో పాస్ చేయించడం గొప్ప విషయమన్నారు. ఎస్సీల వర్గీకరణ సాహసోపేతమైన నిర్ణయమన్నారు. అలాగే ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42%రిజర్వేషన్ పెంచడం కోసం అసెంబ్లీ లో తీర్మానించడం, వర్గీకరణ తీర్మానం కూడా ఆమోదించడం చాలా గొప్ప నిర్ణయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు' షేక్ ఫిరోజ్షా, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి. వ్యవసాయ మార్కెట్ చేర్మెన్ కచ్చకాయల ఎల్లయ్య ఉపాధ్యక్షులు ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ డైరెక్టర్లు నాగరాజు, భూషణం. అజీమ్, మల్లారెడ్డి మనోజ్ నందు గౌడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా కంతి మోహన్ రెడ్డి

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి:

మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా తోగిటి రాజశేఖర్ లు ఎన్నికైనట్లు



అధికారులు మగ్గిడి వెంకట నర్సయ్య, సోమ భూమేశ్వర్, వడ్డేపల్లి శ్రీనివాసన్, కోటగిరి వెంకటస్వామి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2025-26 సంవత్సరానికి గాను బార్ కౌన్సిల్ ఉత్తర్వుల మేరకు సోమవారం ఎన్నికలు నిర్వహించమని అన్నారు. మొత్తం 137 మంది న్యాయవాదులకు గాను 135 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, జాయింట్ కార్యదర్శి గా గజెల్లి రామ్ దాస్, కోశాధికారీగా పడిగేలా శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి గా బిగుల్లా శంకర్, లైబ్రరీ కార్యదర్శిగా పులి నర్సయ్య లు ఎన్నికయ్యారని అన్నారు. మహిళా ప్రతినిధిగా ఆకుల మానస, కల్చరల్ కార్యదర్శిగా మెడి చెల్మలా సుమలత, సీనియర్ ఈసి మెంబర్లు గా శేఖర్, సత్య నారాయణ, నర్సాగౌడ్, జూనియర్ ఈసి మెంబర్లుగా గంగాధర్, గోపి, వెంకటేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని చెప్పారు. ఎన్నికైన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించి, అనంతరం వారికి ఎన్నికైనట్లు సర్టిఫికెట్లు ప్రధానం చేసారు.

## అప్పులు ఇచ్చిన తిరిగి ఇవ్వడం లేదని

**ఉరేసుకుని ఆత్మహత్య**

**జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో ఘటన**

కొడిమ్యాల,ఏప్రిల్ 07,(ప్రజాజ్యోతి):
అప్పులు తీసుకున్న వారు తిరిగి ఇవ్వకపోవడం,ఆర్థికపరమైన ఇబ్బందుల వల్ల ఓ వ్యక్తి



మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది.ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన రాచర్ల ప్రకాష్(54)అదే గ్రామంలోని అద్దె ఇంట్లో నివాసం ఉ ంటున్నాడు.ప్రకాష్ వద్ద డబ్బులు తీసుకున్నవారు తిరిగి ఇవ్వకుండా తరచు ఇబ్బందులకు గురిచేయడం,ఇంటి యజమాని అద్దె ఇల్లును ఖాళీ చేయాలని తరచూ గొడవ పెట్టడం,గత రాత్రి కూడా ఇంటి యజమానితో గొడవ కావడం,ఆర్థికపరమైన ఇబ్బందులతో తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో అద్దె ఉంటున్న నివాసంలోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## జూనియర్ లెక్చరర్ గా ఎంపికైనందుకు సన్మానం

చొప్పదండి ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి):
చొప్పదండి పట్టణానికి చెందిన ఎన్నం శంకర్ జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించడంతో ఆయన మిత్ర బృందం అందరూ కలిసి సోమవారం ఘనంగా సన్మానించారు. తమ తోటి మిత్రుడు గత కొంతకాలంగా



ఎంతో కష్టపడి చదివి ఈ ఉద్యోగం సాదించడం పట్ల కుటుంబ సభ్యులు, మిత్రబృందం ఆనందాన్ని వ్యక్తం చేసారు. తను ఈ ఉద్యోగం సాధించడానికి అన్నదమ్ములు, కుటుంబ సభ్యుల ప్రోద్భలబేనని ఎన్నం శంకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో దండె సత్యానందం, చేపూరి సత్య నారాయణ, ఎన్నం మునిందర్, కత్తి రమేష్, దండే లింగన్న, దండెక్రిష్ణ, దండే రాజశేఖర్, బత్తిని ప్రశాంత్, పొన్నం శ్రీనివాస్, గుర్రం సమర్ రెడ్డి, ఓల్లాల హరీష్, అనుమాండ్ల సత్యం, మంచికట్ల మల్లేశ్, కాసనగొట్టు సంతోష్, గుండేటి శివశంకర్, పిట్టల కిరణ్, ఎన్నం చంద్రమౌళి తదితరులున్నారు.

## పెనాల్టీ విధానంలో మార్పులు చేసిన యాజమాన్యం

### ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్

ఇల్లందు, ఏప్రిల్ 7, ప్రజాజ్యోతి: సింగరేణిలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంలో యూనిట్ రేట్ సిస్టం క్రింద సివిల్ విభాగం ద్వారా కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పనిలో కార్మికుల హాజరు శాతం తక్కువ అయినప్పుడు కాంట్రాక్టర్లకు పెనాల్టీ విధించే విధానంలో సింగరేణి యాజమాన్యం మార్పులు తీసుకు వచ్చిందని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్



పేర్కొన్నారు. సోమవారం ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో స్థానిక 24ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ నందు ఫిట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంలో యూనిట్ రేట్ సిస్టం క్రింద సివిల్ విభాగం ద్వారా కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పనిలో కార్మికుల హాజర శాతం తక్కువ అయినప్పుడు కాంట్రాక్టర్లకు పెనాల్టీ విధించే విధానం వల్ల అనేక సంవత్సరాల నుండి కాంట్రాక్టు కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల ఎఐటియుసి కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణిలో అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంలో పాత పద్ధతులే కొనసాగుతున్నాయని వాటిల్లో మారుతున్న పరిస్థితులకనుగుణంగా కొన్ని మార్పులు తీసుకురావాలని కోరారు. అనేక దఫాలుగా సింగరేణి చైర్మన్, ఉన్నతాధికారులకు చేసిన విజ్ఞప్తి మేరకు పెనాల్టీ విధానంలో తీసుకు వచ్చిన మార్పుల వల్ల కాంట్రాక్టర్లకు, కాంట్రాక్ట్ కార్మికులకు కొంత ఉపయోగం ఉంటుందన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల్లో 25 శాతం వరకు గైరాజరైనప్పటికీ పెనాల్టీ ఉండదని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల పైన ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు దాట్ల సుమన్, రవిశంకర్, సర్వయ్య, మోహన్, శరత్, విజయ, శేషమ్మ, ఎరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన జడ్జి


ఇల్లందు, ఏప్రిల్ 7, ప్రజాజ్యోతి : ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో కక్షిదారుల దాహర్తి తీర్చడం కోసం సోమవారం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ దూర ప్రాంతం నుంచి కోర్టుకు వచ్చే కక్షిదారులు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ముఖ్యంగా వయోవృద్ధులు, పిల్లలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముమ్ముందు ఎండ తీవ్రత ఎక్కువ పెరిగే అవకాశాలు ఉన్నందున కక్షిదారులు మంచినీటి కోసం ఈ చలివేంద్ర సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపెల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సంయుక్త కార్యదర్శి సిహెచ్ నవీన్, సీనియర్ న్యాయవాదులు పెద్దూరి వెంకట నరసయ్య, దంతాల ఆనంద్, కొండ నారాయణ, కలవల సుధాకర్, టి. మహేశ్వరరావు, పి. జయ ప్రకాష్, బి.రవికుమార్, పి.ధనంజయరావు, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దర్గాలో అంగరంగ వైభవంగా శ్రీ రాముని పట్టాభిషేకం

ఇల్లందు, ఏప్రిల్ 7, ప్రజాజ్యోతి : ఇల్లందు సత్యనారాయణ పురంలో గల హాజరత్ నాగుల్ మీరా మౌలా చాంద్ దర్గా షరీఫ్ లో సోమవారం శ్రీ రాముని పట్టాభిషేక మహోత్సవాన్ని పురోహితులు







పట్టాభిషేకాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. హాజరత్ నాగుల్ మీరా మౌలా చాంద్ దర్గా షరీఫ్ లో ఏ కార్యక్రమం జరిగిన కానీ కులమతాలకు అతీతంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతుంటారు. ముఖ్యంగా దర్గా ఉర్సు ఉత్సవాలు ఇల్లందులో జరిగే విదంగా మరెక్కడ నిర్వహించరనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనే చెప్పొచ్చు. ప్రతి సంవత్సరం దర్గాలో శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకాన్ని సైతం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. హనుమాన్ సమేత శ్రీ సీతారాముల విగ్రహలతో శ్రీ రామనవమి నిర్వహించి, మరుసటి రోజు పట్టాభిషేకం ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.

# స్థానిక సమస్యలపై సిపిఎం ఇంటింటి సర్వే

### సమస్యల వలయంలో మగ్గుతున్న కాలనీలు
### -సిపిఎం నాయకులతో ప్రజల ఆవేదన

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 7, ప్రజాజ్యోతి : సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో



భద్రాచలం పట్టణంలోని 20 వార్డులలో స్థానిక సమస్యలపై పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. అందులో భాగంగా 14 వ వార్డు అశోక్ నగర్ కాలనీలో సోమవారం ఇంటింటి సర్వే నిర్వహించి ఈ సర్వేలో ప్రభుత్వం మారినా తమ బ్రతుకులు మారలేదని గత అనేక సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ రేషన్ కార్డు మంజూరు కాలేదని, గ్రామసభలో పేరు చదివిన రేషన్ షాప్ కు వెళ్లి అడిగితే పేర్లు రాలేదని చెబుతున్నారని సర్వే బృందం వద్ద ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు . వృద్ధాప్య, వితంతు పింఛన్ల కోసం గతంలో అనేకసార్లు అధికారులకు దరఖాస్తులు చేసుకోవడంతో పాటు కొత్త ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలలో కూడా దరఖాస్తులు చేసుకున్నామని కానీ నేటికీ పింఛన్లు మంజూరు కాలేదని కాలనీ వాసులు వాపోయారు. కాలనీలో అపరిష్కృతమైన సమస్యలు ఉన్నాయని పట్టించుకునే నాధుడే లేదని, కరెంటు స్తంభాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కాలనీలో సైడ్ కాలువలలు పూడిక తీయమని పదేపదే గ్రామపంచాయతీ అధికారులను కోరిన ఫలితం లేకుండా పోతుందని డ్రైన్ పూడిక తీయడం లేదని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ కాలనీలలో తీవ్రమైన సమస్యలు నెలకొని ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం,అధికారులు వైఫల్యం చెందుతున్నారని అన్నారు. తక్షణమే అధికారులు స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేకుంటే రానున్న కాలంలో సిపిఎం ప్రజలను కదిలించి ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ సర్వే కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాస్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి డి సతీష్ బాబు, శాఖా కార్యదర్శి గోవర్ధన ఝాన్సీ,సభ్యులు సరోజినీ, సుశీల,రమణ, జానకమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

### హెల్త్ వాక్ నిర్వహించిన కళాశాల విద్యార్థులు

కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి : పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం స్త్రీ, శిశువు మనగూడ సాగించడానికి, అభివృద్ధి చెందడానికి ఆరోగ్యంగా ఉండాలని నినాదాలు చేస్తూ ప్లకార్డుల ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జరిగిన




ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజకుమార్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు, కళాశాల కు చెందిన పలువురు డాక్టర్లు, మెడికల్ కళాశాల నుండి స్థానిక కలెక్టరేట్ కార్యాలయం వరకు హెల్త్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని 2025 థీమ్ ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనక భవిష్యత్తు లు, నివారించ తగిన ప్రసూతి, నవజాత శిశువు మరణాలను అంతం చేయడానికి ప్రయత్నాలను వేగవంతం చేయడం, అదేవిధంగా మహిళల దీర్ఘకాలిక ఆరోగ్యం శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం, ప్రతి సమావేశంలో ప్రిన్సిపల్ రాజకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్యంగా ఉంటే దానికి మించిన సంపద మరొకటి లేదన్నారు. ప్రతి గర్భిణీ ఆరోగ్యంగా ఉండడంతో పాటు కడుపులో పెరిగే శిశువు ఆరోగ్య ప్రమాణాలను తెలుసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన డాక్టర్లు వనిత హెల్డి, ప్రసన్న, అనాటమీ, సుధాకర్, స్మృతి, శ్రీ వాస్తవ్ , భద్రమ్మ, ఆమని, లక్ష్మీబాయి, సుమలత, శ్రవణ్, సాయి, రాంబాబులతో పాటు సుమారు 200 మంది ఎంబిబిఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 9న జాబ్ మేళా నిర్వహణ

### జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**అపోలో ఫార్మసీ లో 100 ఉద్యోగ ఖాళీల భర్తీకి జాబ్ మేళా నిర్వహణ**


ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం అపోలో ఫార్మసీలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 9న (బుధవారం) ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, ఖమ్మంలో పని చేసే విధంగా అపోలో ఫార్మసీలో ఫార్మాసిస్ట్, ట్రైనీ ఫార్మాసిస్ట్ గా పని చేయుటకు 18-35 సంవత్సరాల వయస్సు గల డి ఫార్మసీ / బి ఫార్మసీ / ఎం ఫార్మసీ (పి.సి.ఐ.) అర్హత గలవారు, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైనీ అసోసియేట్ పోస్టులకు పదవ తరగతి అర్హత గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 11 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని అన్నారు. మొత్తం దాదాపు 100 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ

### తన్మయిశ్రీ కి ఆశీస్సులు అందించిన ఆర్టీసీ సిబ్బంది
### పుట్టపు వెంకటేశ్వరరావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీసీ ప్రయాణికులు

కల్లూరు ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి): భానుడి ప్రతాపానికి గురి కాకుండా ఉ








ండేందుకు ప్రయాణికులకు,ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయాలి అనే సంకల్పంతో చిన్నారి తన్మయిశ్రీ పుట్టినరోజు సందర్భంగా మామ కళ్యాణ్ కిషోర్ (స్వాగత్ రెస్టారెంట్ -కల్లూరు) వారి సౌజన్యంతో సోమవారం కల్లూరు బస్టాండ్ నందు అందరికీ మజ్జిగ పంపిణీ చేసినారు.అదేవిధంగా నారాయణపురం గ్రామానికి చెందిన పుట్టపు వెంకటేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా ఆర్టీసీ ప్రయాణికులందరికీ మజ్జిగ ప్యాకెట్లు అందించిన ఇరువురికి టీం సత్తుపల్లి తరపున,ప్రయాణికుల తరపున చిన్నారి తన్మయిశ్రీకి,పుట్టపు వెంకటేశ్వరావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మజ్జిగ పంపిణీ చేసిన దాతలకు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

# అర్జీలను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### పెండింగ్ ప్రజావాణి అర్జీలను వెంటనే డిస్పోజ్ చేయాలి
### ప్రతి శుక్రవారం ప్రజావాణి అర్జీల పరిష్కారంపై సమీక్ష
### ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన చీకటి శ్రీను తమ భూమి, బావి సీతారామ ప్రాజెక్టు పాలేరు లింక్ కేనాల్ క్రింద పోయాయని, బావికి సంబంధించిన పరిహారం సొమ్ము జమ కావడం లేదని, వీటిని ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ, పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం కొదుమూరు గ్రామానికి చెందిన తాళ్లూరి వెంగళరావు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 112/ఏ లో 5 ఎకరాలలో మూడు ఎకరాల్లో గ్రీన్ హైవేకు వెళ్లాయని, తమ భూములకు అవసరమైన సర్వీస్ రోడ్డును వెంటనే నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని మండల తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం పట్టణానికి చెందిన షేక్ బడే సాహేబ్ తాను దివ్యాంగుడినని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ కు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం రాధాకృష్ణ నగర్ కు చెందిన జాస్తి చంద్రశేఖర్ డ్రైనేజ్ కాలుష్య నీరుతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, డ్రైనేజ్ కెనాల్ సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్, అదనపు కలెక్టర్ కార్యాలయాల నుంచి వచ్చిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల గురించి నివేదిక అందించాలని సూచించారు. ఇక నుంచి ప్రతి శుక్రవారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష ఉంటుందని అన్నారు. ప్రజావాణిలో మనకు వచ్చే



దరఖాస్తులు మన పరిధిలో ఉంటే తప్పనిసరిగా పరిష్కరించాలని, ప్రభుత్వ నిర్ణయం, మార్గదర్శకాలపై స్పష్టత లేని పక్షంలో ఆ దరఖాస్తుదారులకు సరైన కారణాలు తెలుపుతూ సమాధానం రాయాలని, ప్రజలను మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి ద్వారా వివిధ శాఖలకు 300 పైగా దరఖాస్తులు పంపితే 151 మాత్రమే స్పందన వచ్చిందని, ముఖ్య ప్రణాళిక అధికారి, గ్రామీణ అభివృద్ధి అధికారి, మున్సిపల్ కమీషనర్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల వద్ద అధికంగా పెండింగ్ ఉన్నాయని, వీటిని త్వరగా పరిష్కారం చేయాలని అన్నారు. దరఖాస్తులు పెండింగ్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యర్రా శ్రీకాంత్ మృతికి మంత్రి పొంగులేటి సంతాపం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మృతికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం ఓ ప్రకటన విడుదల చేశారు. చిన్నతనం నుంచే అనేక ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని పేర్కొన్నారు. ఆయన మృతి వారి పార్టీకి తీరని లోటు అని తెలిపారు. శ్రీకాంత్ ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు ప్రకటించారు.



# విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అందించాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### మండల కేంద్రాలలో ప్రతి క్వార్టర్ కెరీయర్ గైడెన్స్ పై అవగాహన కల్పన
### గ్రామాలలో రీడింగ్ రూమ్స్ నిర్వహణకు ప్రణాళిక తయారు చేయాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: 8వ తరగతి నుంచి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి లైబ్రరీ, రీడింగ్ రూమ్స్, మా పాప- మా ఇంటి మణిదీపం, సన్న బియ్యం, తదితర వాటిపై జిల్లా అధికారులతో సమీక్షించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో చదివే పిల్లలకు కెరీయర్ గైడెన్స్ అందించేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు




నిర్వహించాలని, 8వ తరగతి నుంచి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో రీడింగ్ రూమ్స్ ఏర్పాటు, వాటి నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పంచాయతీ శాఖ పరిధిలో పారిశుధ్య కార్మికులందరికీ ప్రమాద బీమా తప్పనిసరిగా చేయించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ స్టాఫ్ కు భీమా కల్పించాలని కలెక్టర్ తెలిపారు. మా పాప- మా ఇంటి మణిదీపం కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఆడ పిల్లలకు పోస్టాఫీసు సుకన్య సమృద్ధి యోజన క్రింద ఖాతా ఓపెన్ చేయించాలని అన్నారు. సన్న బియ్యం లబ్దిదారులు కూడా ఆడపిల్ల పుట్టిన కుటుంబంలో ఉంటే అధికారులు వారితో భోజనం చేసి రావాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సరైన ఉపాధి అవకాశం.. పుట్టగొడుగుల పెంపకం

### యువత స్వయం ఉపాధితో ఎదగాలి: మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

తుంగతుర్తి, ఏప్రిల్ 7,(ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న




సోమవారం మండల కేంద్రంలో రాధా మిల్క్ మష్రూమ్స్ (పుట్టగొడుగుల పెంపకం) ఫార్మ్ ను ప్రారంభించి మాట్లాడారు. పుట్టగొడుగుల పెంపకం అనేది మీరు తక్కువ పెట్టుబడి మరియు తక్కువ స్థలంతో ప్రారంభించగల అత్యంత లాభదాయక వ్యవసాయ వ్యాపారాలలో ఒకటని అన్నారు. పుట్టగొడుగుల పెంపకం చాలా మందికి ప్రత్యామ్నాయ ఆదాయ వనరుగా క్రమంగా పెరుగుతోందన్నారు. యువత ప్రభుత్వం సబ్సిడీ రూపంలో అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్య తండ మాజీ సర్పంచ్ లకావత్ యాకూ నాయక్, కొండరాజు, ఫార్మ్ నిర్వాహకులు సౌమిల్, దేవానందం తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య కళ్యాణంను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు

### దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్

భద్రాచలం ,ఏప్రిల్ 7, ప్రజాజ్యోతి : భద్రాచలంలో రెండు రోజులు పాటు జరిగిన శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు విజయవంతంగా నిర్వహించారని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. స్వామివారి వేడుకలు అత్యంత వైభోగంగా నిర్వహించుటలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పోటీపడి వారికి అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు. చర్యలు చేపట్టారని, సుదూర ప్రాంతాల నుండిపెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చినప్పటికి



భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సౌకర్యాలు కల్పించారని ఆయన తెలిపారు. మహోత్సవ వేడుకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసిన పాత్రికేయులను ఆయన అభినందించారు. వేడుకలు తిలకించేందుకు దేవస్థానం ఆన్లైన్ ద్వారా ప్రత్యేకంగా టికెట్ విక్రయాలుకు చేపట్టిన చర్యలను ఆయన అభినందించారు. స్వామివారి వేడుకలు వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించామని భద్రాచలం రాలేని భక్తులు ప్రపంచ వ్యాప్తంగా టివిలు, సోషల్ మీడియా ద్వారా వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారని అన్నారు. ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాలు తలంబ్రాలు ఆనవాయితీగా వస్తున్నదని, ఆ క్రమంలోనే సీతారాముల కల్యాణం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, మహా పట్టాభిషేకం వేడుకలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని, ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలాగే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో జిల్లా యంత్రాంగం పనిచేసి వేడుకలను విజయవంతం చేశారని అన్నారు. శ్రీరామనవమి రోజున కళ్యాణం ముగిసిన తదుపరి భద్రాచలంలో 80 తలంబ్రాలు కౌంటర్లు ఏర్పాటు ద్వారా అలాగే ఆర్టీసీ బస్సులలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేశామని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న స్వామి వారి తలంబ్రాలు కొరియర్, పోస్టల్, కార్గో ద్వారా పొందేందుకు దేవస్థానం భక్తులకు అవకాశం కల్పించారని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. భద్రాద్రి వచ్చిన భక్తులుకు స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున సేవలు అందించి మంచినీళ్లు, మజ్జిగ, అన్నదానం చేసారని వారి సేవలను కొనియాడారు.

## వైభవంగా రామయ్య పట్టాభిషేకం

హైదరాబాద్, ఏప్రిల్7(ప్రజాజ్యోతి): భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. ఆదివారం భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంగ కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలను గవర్నర్ సమర్పించారు. పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటం ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారమాచంద్రయ్య భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు. మహా పట్టాభిషేక మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆ రామయ్య పట్టాభిషేకాన్ని వీక్షించి పునీతులయ్యారు. రాత్రికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో శ్రీరామనవమి మహా పట్టాభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రం, దేశం పాడి పంటలతో సుసంపన్నంగా ఉండాలని కోదండ రాముడుని వేడుకున్నానని తెలిపారు. రాముల వారి కళ్యాణం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించిన అధికారులకు, విచ్చేసిన భక్తులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాగా.. రాముల వారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం సారపాకకు చేరుకున్న గవర్నర్‌కు హెలిప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఆపై మిథిలా కళ్యాణ మండపానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో అర్చకులు, మంత్రి తుమ్మల స్వాగతం పలికారు.

## ఉపాధ్యాయుడి ప్రాణాలు తీసిన ధూమపానం

కోదాడ,ఏప్రిల్7(ప్రజాజ్యోతి): ధూమపానం ఓ ఉపాధ్యాయుడి ప్రాణాలు హరించింది. మద్యం మత్తులో సిగరెట్ వెలిగించిన ఓ ఉపాధ్యాయుడు దానిని ఆర్పివేయకుండా అలాగే నిద్రలోకి జారుకున్నాడు. దీంతో సిగరెట్ వల్ల మంటలు చెలరేగి ఆ ఉపాధ్యాయుడి సజీవ దహనమయ్యాడు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని మంగలి తండాకు చెందిన ధరావత్ బాలాజీ (52) నడిగూడెం మండలం చెన్నకేశవాపురం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆయన భార్య ఇద్దరు పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లారు. ఇంట్లో ఒక్కడే ఉండడంతో మద్యం సేవించారు. సిగరెట్ తాగుతూ మంచంపై ఆరుబయట మంచంపై పడుకున్నారు. మత్తులో నిద్రలోకి జారుకోవడంతో సిగరెట్ మంచం నవారుపై పడి మంటలు చెలరేగాయి. దానికి కూలర్ గాలి తోడవడంతో భారీగా ఎగసిపడ్డాయి.

# 20 లక్షల కోట్లు ఆవిరి

మొదటిపేజీ తరువాయి..

నిఫ్టీ భారీగా 345.65 పాయింట్లు-, బ్యాంక్ నిఫ్టీ స్వల్పంగా 94.65 పాయింట్లు కోల్పోయాయి. అటు ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లో ముగిశాయి. జపాన్ నిక్కీ భారీగా 2.67 శాతం నష్టంతో ముగియగా, హాంకాంగ్ హాంగె సెంగ్ 1.55 శాతం నష్టంతో ముగిశాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. రికార్డు స్థాయిలో సెన్సెక్స్ 3వేల పాయింట్లు- పతనం కాగా.. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో పాటు అమెరికా స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పతనమయ్యాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. హాంకాంగ్, చైనా మార్కెట్లు- దాదాపు 10శాతం పతనమ్యాయి. ఈ భయాలు దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ క్రమంలోనే సోమవారం ప్రారంభంలోనే సెన్సెక్స్ 3వేల పాయింట్లుకుపైగా పతనమైంది. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా తగ్గింది. ఏప్రిల్ 4న బీఎస్ఈలో జాబితా అయిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ క్యాప్ రూ. 4,03,34,886.46 కోట్లు- ఉండగా.. నేడు మార్కెట్లు ప్రారంభమైన కొద్దిసేపటికి రూ. 3,83,95,173.56 కోట్లకు తగ్గింది. ప్రారంభంలోనే పెట్టుబడిదారుల మూలధనం రూ. 19,39,712.9 కోట్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్‌లో భారతి ఎయిర్టెల్ మాత్రమే గ్రీన్ జోన్‌లో ఉంది. కానీ, కేవలం ఒకశాతం కంటే తక్కువగానే పెరిగింది. మరో వైపు ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ భారీ నష్టాలను చవిచూశాయి. బీఎస్ఈలో 2289 షేర్లు ట్రేడవుతున్నాయి. ఇందులో 1,029 స్టాక్‌లు బలంగా కనిపిస్తున్నా.. 1,101 నష్టాల్లో కొనసాగుతున్నాయి. 24 షేర్లు ఒక



సంవత్సరం గరిష్ట స్థాయికి, 23 షేర్లు ఒక సంవత్సరం కనిష్ఠానికి చేరాయి. ప్రస్తుతం నిఫ్టీలో గోద్రెజ్ కన్స్యూమర్, -టె-ంట్ ఫార్మా మాత్రమే లాభాల్లో ఉండగా.. -టె-ంట్, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఓఎన్‌జీసీ, హెచ్‌సీఎల్ -టె-క్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, జియో ఫైనాన్స్, హీరో మోటోకార్ప్, అదానీ పోర్ట్స్ భారీగా నష్టాల్లో కొనసాగుతున్నాయి.

# ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందంటూ ఇప్పటి వరకు పీఆర్సీల ఊసే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రి-టైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు సైతం చెల్లించలేదని వారంతా వాపోయారు. అటు- పీఆర్సీ లేదు.. ఇటు- జీతాలు సైతం లేవంటూ ప్రభుత్వంపై ఆర్టీసీ జేఏసీ నేతలు మండిపడ్డారు. ఇక ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే 40 వేల మంది



కార్మికులు రోడ్డున పడ్డారని ఆర్టీసీ జేఏసీ నేతలు గుర్తు చేశారు. ఈ సమ్మె వ్యవహారంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు రెండు సార్లు వినతి పత్రం సమర్పించినా.. వారి నుంచి కనీస స్పందన సైతం లేదని వారు తెలిపారు. ఇక లేబర్ జాయింట్ కమిషనర్ అయితే.. ఎలక్షన్ కోడ్ అంటూ తమ మాటను దాటవేశారని చెప్పారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా ఓ కార్యక్రమం అయితే చాప కింది నీరులా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సంస్థ యాజమాన్యాన్ని ఆర్టీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులంతా మే 7వ తేదీ నుంచి ఉధృతంగా సమ్మె బాట పట్టనున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

## పేదోడి ఇంట్లో సన్నబియ్యం భోజనం

కరీంనగర్,ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఆదివారం అపురూప దృశ్యాన్ని ప్రజలు చూశారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. సారపాకలో అత్యంత నిరుపేద ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యంతో భోజనం చేశారని.. ముఖ్యమంత్రిగా ఉండి అత్యంత సామాన్యుడిగా ఆ కుటుంబంతో కలిసి పోయి భోజనం చేసిన తీరును తెలంగాణ ప్రజలు ఎప్పటికి గుర్తు పెట్టుకుంటారని అన్నారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత చారిత్రాత్మక ఘటనగా ఆయన అభి వర్ణించారు. పేదోడి కంచంలో సన్న బియ్యం బువ్వ ఉండాలన్న గొప్ప ఆశయంతో ముఖ్యమంత్రి ఈ స్కీం తీసుకుని వచ్చారని, తెలంగాణ లోని రేషన్ కార్డు దారులంతా సంతోషంతో రేషన్ షాపుల ముందు క్యూ కట్టి బియ్యం తీసుకుంటున్నారని తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మీడియా వేదికగా మాట్లాడారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు రెండు అపురూప దృశ్యాలు చూశారని వ్యాఖ్యానించారు. మార్పు అంటే ఇది.. ప్రజా పాలన, పేదల పాలన అంటే ఇది.. అని చెబుతూనే, పదేళ్లలో ప్రగతి భవన్ అనే గడీలో వెండి పళ్లెంలో పంచభక్ష్య పరమాన్నం తిన్నారే తప్ప పేదల బువ్వ గురించి ఆలోచించలేదని అన్నారు. పేదలతో కూర్చుని తినడానికి కూడా ఏ నాడు ఇష్టపడలేదని, ఇదే రేవంత్ రెడ్డికి, కేసీఆర్‌కు ఉన్న తేడా ఇదే.. అంటూ పేర్కొన్నారు. సన్న బియ్యం ఇవ్వాలన్న ఆలోచన కూడా కేసీఆర్ పదేళ్లలో చేయలేదని, ప్రభుత్వం ఏం చేసినా రాద్ధాంతం చేసే కేటీఆర్, హరీష్ రావు సన్న బియ్యం పైన కిక్కురుమనడం లేదని అన్నారు. సన్న బియ్యం పథకం పైన బీఆర్ఎస్ నేతలు స్పందించాలని.. ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించాలని ఆయన అన్నారు. అలాగే సన్న బియ్యం పైన బీఆర్ఎస్ మీడియాలో దుష్ప్రచారం మొదలు పెట్టారని, పేదోడి అన్నంలో మట్టి పోయాలని చూస్తే పాతర వేస్తాం జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేసారు. పేద ప్రజల బతుకులను అవమానిస్తున్నారని, సన్న బియ్యం పైన కుట్రలు చేస్తున్నారని.. అభినందించక పోయినా పర్వాలేదు.. అవమానిస్తే మాత్రం తాట తీస్తామంటూ గట్టిగానే హెచ్చరించారు. సన్న బియ్యం పైన బీజేపీ నాయకులు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని, మోడి సొంత రాష్ట్రం గుజరాత్ లో సన్న బియ్యం ఇస్తున్నారా..? బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా సన్న బియ్యం ఇస్తున్నారా..? అంటూ ప్రశ్నించారు. విద్యా వ్యవస్థలో మైలురాయిలా నిలిచేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని, 12 యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి ప్రభుత్వం గైడ్ లైన్స్ విడుదల చేయడాన్ని ఆహ్వానిస్తున్నట్లు- ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీ పునర్నిర్మాణానికి మరో అడుగు వేసినట్లు- అయిందని, యూనివర్సిటీ-లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బాసటగా నిలబడాలని ఆయన అన్నారు. పేదోడి విద్యకు కేసీఆర్ యముడిలా నిలిచాడని, గత ప్రభుత్వం యూనివర్సిటీ జీతాలకు చేతులు చాపేలా చేసిందని ఆయన హాట్ కామెంట్స్ చేసారు. భద్రాచలంలో సీతారాముల కళ్యాణం కన్నులపండువగా అత్యంత వైభవంగా జరిగిందని.. రాష్ట్ర ముఖ్యమంత్రి హోదా లో రేవంత్ రెడ్డి దంపతులు స్వామి వారికి పట్టు- వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారని తెలిపారు.



# ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ- ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు. హెచ్‌సీయూ భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది.



24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9,10, 11న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు

# వీర హనుమాన్ శోభయాత్రను జయప్రదం చేయండి

- బీజేవైఎం జిల్లా నాయకుడు కరుణాకర్ రెడ్డి
- గుండాల గ్రామంలో వీర హనుమాన్ శోభా యాత్ర పోస్టర్ రిలీజ్

చేవెళ్ల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి): చేవెళ్ళ పట్టణంలో ఈనెల 12 న నిర్వహించే వీర హనుమాన్ శోభాయాత్రకు హిందువులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని బీజేవైఎం జిల్లా నాయకులు కరుణాకర్ రెడ్డి కోరారు. సోమవారం చేవెళ్ల మండల పరిధి గుండాల గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకులు శోభాయాత్ర పోస్టర్లను



ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీజేవైఎం జిల్లా నాయకులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి కార్యకర్త నిష్టతో ధర్మం కోసం పనిచేయాని, హిందూ సంఘటితం కోసం నిర్వహించే వీర హనుమాన్ శోభాయాత్ర లో హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొని హిందూ శక్తిని చాటాలన్నారు. పేద, ధనిక, నిమ్న ,అగ్ర వర్ణాల భేదం లేకుండా హిందువులంతా సంఘటితమై నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు శ్రీనివాస్, శ్రీశైలం, తిరుపతిరెడ్డి, బల్వంత్ రెడ్డి, కుమార్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై లైంగిక వేధింపులు సర్వసాధారణం

మొదటిపేజీ తరువాయి..

తరచుగా జరుగుతాయని పేర్కొన్నారు. అయితే, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని నేను ప్రతిరోజు పోలీసులకు చెబుతునే ఉంటా.. ఇటీవల జరిగిన ఓ ఘటనపై నేటి ఉదయం కమిషనర్‌తో చర్చించాను.. ఇక్కడ కొన్ని సంఘటనలు జరిగినప్పుడు ప్రజల దృష్టి వాటి మీదకి మళ్లుతుందన్నారు. కానీ, పోలీసులు 24గంటలు పని చేస్తున్నారు..లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అయితే, మంత్రి పరమేశ్వర చేసిన వ్యాఖ్యాలపై బీజేపీ నేతలు వరుసగా కౌంటర్ ఇస్తున్నారు. అయితే, ఏప్రిల్ 3వ తేదీన తెల్లవారుజామున సుద్దగుంటేపాల్యలోని భారతి లేఅవుట్‌లోని ఒక వీధిలో నడుస్తున్న ఇద్దరు మహిళల దగ్గరకు వెళ్లిన వ్యక్తి.. వారిలో ఓ మహిళ పట్ల తాకిన తర్వాత అక్కడి నుంచి పారిపోతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ సంఘటనతో ఆశ్చర్యపోయిన ఇద్దరు మహిళలు అక్కడి నుంచి దూరంగా వెళ్ళిపోతున్నట్లు- ఆ వీడియోలో కనిపిస్తుంది. కానీ, బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయకపోయినా.. ఈ సంఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం కావడంతో బెంగళూరు పోలీసులు కేసును సుమోటోగా స్వీకరించి.. సెక్షన్ 354ఇ కింద కేసు నమోదు చేశారు.

## గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశం

మొదటిపేజీ తరువాయి..

బనకచర్ల గురించి తెలంగాణ నీటి పారుదల అధికారులు ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టు వివరాలు దాస్తున్నారని వారు నిరసన తెలిపారు. జీఆర్ఎంబీకి కేంద్రం నుంచి లేఖ వచ్చి 5 నెలలవుతుందని.. అయినా కూడా తమకు సమాచారం ఇవ్వలేదన్న తెలంగాణ అధికారులు తెలిపారు.



# రాష్ట్రంలో దంచికొడుతున్న ఎండలు

హైదరాబాద్, ఏప్రిల్7(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో బెంబేలెత్తిపోతున్నారు. ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటేను జంకుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ తీపికబురు చెప్పింది. రాగల మూడునాలుగు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దక్షిణ మధ్య బంగాళాఖాతం మధ్య ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడిందని పేర్కొంది. రాగల 24గంటల్లో బంగాళాఖాతంలో వాయువ్య దిశగా పయనించనున్నది. అనంతరం 48గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతానికి చేరుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఇవాళ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. మంగళవారం, బుధవారాల్లో రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఈ నెల 13 వరకు రాష్ట్రంలో పలుచోట్ల అక్కడక్కడ వానలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967